




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 17 సెప్టెంబర్ 2025 12 పేజీలు


## క్రిప్టో కరెన్సీ మోసాలు




# కొత్త ముసుగులో పాత మాయాజాలం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

క్రిప్టో కరెన్సీ మోసాలు కొత్తవే కావు. కానీ వాటికి పెట్టే పేర్లు, పద్ధతులు మాత్రమే మారుతున్నాయి. కరీంనగర్ జిల్లాలో ఇటీవల వెలుగుచూసిన 'మెటా ఫండ్' స్కామ్ మళ్లీ ఒక్కసారి ప్రజలను కలవరపరిచింది. 'మెటా ఫండ్' కేసు చూపినట్లుగా, ప్రజలు ప్రలోభానికి లోనై పెట్టుబడి పెడితే పెద్ద నష్టాలు తప్పవు. కాబట్టి పెట్టుబడిదారులు అవగాహనతో, అప్రమత్తతతో ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.డిజిటల్ కరెన్సీ పేరుతో ఇటీవల కాలంలో మోసాలు పెరుగుతున్నాయి.




- మెటా ఫండ్.. క్రిప్టో మోసం వెలుగులోకి
- మూడింతలు లాభం హామీతో నష్టపోయిన వైనం
- చిన్న లాభాలతో నమ్మబెట్టి, పెద్ద మొత్తాలు వసూలు
- ప్రజలు ఎందుకు బారిన పడుతున్నారు?
- అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక
- మెటా ఫండ్ కేసులో నలుగురు నిందితులు జైలుకు
- మాజీ కార్పొరేటర్ సతీష్ అరెస్ట్ .. కోట్ల రూపాయల మోసంచేశాడని ఆరోపణలు




2లో

### సమాచార హక్కు చట్టాన్ని
## కట్టుదిట్టంగా అమలు చేయాలి

- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి
- సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది
- ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన సమాచార కమిషనర్



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ)2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని (మిగతా 2లో)

### ముఖ్యమంత్రి చేతులచే
## దివ్యదృష్టి వీడియో ఆల్బమ్ ఆవిష్కరణ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులు పాడిన దివ్య దృష్టి వీడియో ఆల్బమ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని తమ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పిల్లలు దివ్య దృష్టి గల. సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో ఉన్న స్తోత్రాలను (మిగతా 2లో)

## రాచబాటలకు మార్గం సుగమం

- బండి సంజయ్ చొరవతో 3 ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం
- గన్నేరువరం - కొత్తపల్లి మధ్య మానేరు నదిపై హై లెవల్ వంతెన
- ఆర్నకొండ -మల్యాల రహదారి డబుల్ లేన్ విస్తరణ
- వేములవాడ -సిరికొండ రహదారి నిర్మాణానికి నిధులు

2లో



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

# క్రిప్టో కరెన్సీ మోసాలు...కొత్త ముసుగులో పాత మాయాజాలం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

క్రిప్టో కరెన్సీ మోసాలు కొత్తవే కావు. కానీ వాటికి పెట్టే పేర్లు, పద్ధతులు మాత్రమే మారుతున్నాయి. కరీంనగర్ జిల్లాలో ఇటీవల వెలుగుచూసిన 'మెటా ఫండ్' స్కామ్ మళ్లీ ఒక్కసారి ప్రజలను కలవరపరిచింది. 'మెటా ఫండ్' కేసు చూపినట్లుగా, ప్రజలు ప్రలోభానికి లోనై పెట్టుబడి పెడితే పెద్ద నష్టాలు తప్పవు. కాబట్టి పెట్టుబడి దారులు అవగాహనతో, అప్రమత్తతతో ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.డిజిటల్ కరెన్సీ పేరుతో ఇటీవల కాలంలో మోసాలు పెరుగుతున్నాయి. బిట్‌కాయిన్, ఇథీరియం వంటి క్రిప్టో కరెన్సీల చాటున వాటి ప్రాచుర్యాన్ని ఉపయోగించుకుని నకిలీ యాప్‌లు, చైన్ మార్కెటింగ్ పద్ధతులు, అధిక లాభాల హామీలు పెట్టుబడి దారులను మోసం చేస్తున్నాయి.ఇటీవల జిల్లాలో పలువురు వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు "డబ్బు రెట్టింపు అవుతుంది" అనే వాగ్దానాలకు ఆకర్షితులై లక్షల రూపాయలు కోల్పోయిన ఘటనలు వెలుగుచూశాయి. మొదట్లో చిన్న మొత్తంలో లాభాలు చూపించి విశ్వాసం కలిగించి, తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకుని యాప్ లు మూసివేసి నిర్వాహకులు అదృశ్యమవుతున్నారు.మోసగాళ్ల యుక్తితో ఇలాంటి మోసాలు ఒకే తరహా పద్ధతిని అనుసరిస్తున్నారు.మొదట చిన్న మొత్తంలో లాభాలు చూపించి నమ్మకం కలిగించడం.. ఆ తర్వాత మూడు రెట్లు, నాలుగు రెట్లు లాభం వస్తుందని చెప్పి పెద్ద మొత్తంలో డబ్బు పెట్టించేలా చేస్తు న్నారు.మరిన్ని మందిని చేర్చమని ప్రోత్సహించి చైన్ మార్కెటింగ్ మోడల్ కొనసాగించడం జరుగుతుంది.చివరికి యాప్ మూసివేయడం, కంపెనీ మాయం కావడం, లేదా బెదిరింపులు మొదలుపెట్టడం చేస్తున్నారు.

### - ప్రజలు ఎందుకు బారిన పడుతున్నారు?

ఆర్థిక కష్టాల్లో ఉన్న వారు తక్కువ సమయంలో ఎక్కువ లాభం కోసం ఇలాంటి స్కీములకు లొంగిపోతున్నారు.క్రిప్టో కరెన్సీపై అవగాహన లేకపోవడం...ఇంటర్నెట్‌లో వచ్చే ప్రకటనలు, పరిచయస్తుల ద్వారా వచ్చే ఆహ్వానాలు నమ్మడంతో భారీగా ఆర్థిక మోసానికి గురవుతున్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి మోసాలకు తావు లభిస్తోంది.కరీంనగర్ జిల్లాలో వెలుగులోకి వచ్చిన 'మెటా ఫండ్' కేసులో నిందితులు కొందరు స్థానిక రాజకీయ నాయకులు కావడం, వ్యాపారులు ఉండటం ప్రజల్లో విశ్వాసం కలిగించింది. "అంతా నిజమైన వ్యాపారం" అనుకొని పెట్టుబడులు పెట్టినవారు ఇప్పుడు పెద్ద మొత్తంలో నష్టాలు చవిచూస్తున్నారు.

### మోసపూరిత పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



సాధారణ ప్రజలు ఇటువంటి 'మూడు రెట్లు లాభం' , ఇన్వెస్ట్మెంట్ స్కీములు, నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ వంటి మోసపూరిత పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. "మూడు రెట్లు లాభం" అనే మాట విన్న వెంటనే సందేహించాలి.క్రిప్టో కరెన్సీ పెట్టుబడులు ప్రభుత్వ నియంత్రణలో లేవు కావున ప్రజలు అపరిచిత యాప్‌లు, వెబ్‌సైట్లు, వ్యక్తుల ద్వారా డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని సూచించారు.

## నకిలీ క్రిప్టో కరెన్సీ కేసులో మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ అరెస్ట్




క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజలను మోసం చేసిన ప్రధాన నిందితులలో ఒకరైన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు.

తీగలగుట్టపల్లికి చెందిన నున్సావత్ భాస్కర్ అనే వ్యక్తి సెప్టెంబర్ 11, 2025న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోతిరాంపూర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ తనకు పరిచయస్తుడని, అతను 'మెటా ఫండ్ క్రిప్టో' అనే స్కీమ్‌లో పెట్టుబడి పెట్టమని తనను ఆశ చూపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్కీమ్‌లో ?50 లక్షలు పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని సతీష్ నమ్మబలికాడు. సతీష్ మాటలు నమ్మి, భాస్కర్ గత (2024)సంవత్సరం జూన్ నెలలో ?15 లక్షలను సతీష్‌కు ఇచ్చారు. అంతేకాకుండా, మరింత మందిని ఈ పథకంలో చేరిస్తే ఎక్కువ లాభాలు వస్తాయని సతీష్ చెప్పడంతో, భాస్కర్ తన పరిచయస్తులైన మరో 17 మందిని కూడా ఈ స్కీమ్‌లో చేర్చారు. ఆ 17 మంది ద్వారా గత (2024)సంవత్సరం జూన్ నెలలో సతీష్ మొత్తం ?1.20 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తానికి మూడు నెలల్లో మూడింతలు లాభాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చాడు. అయితే, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు తమ ఫిర్యాదులో తెలిపారు.సతీష్ ను అడిగినప్పుడు డబ్బులు ఇవ్వకుండా బెదిరించాడని బాధితులు ఆరోపించారు.దీనితో పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు.ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

## 'మెటా ఫండ్' పేరిట భారీ మోసం:

కరీంనగర్ జిల్లాలో 'మెటా ఫండ్' అనే నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన వరాల లోకేశ్వర్ రావు అనే వ్యక్తి, మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే మూడు రెట్లు లాభం వస్తుందని ప్రజలను నమ్మబలికాడు. అతడితో చేతులు కలిపి కరీంనగర్‌కు చెందిన బూర శ్రీధర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజు ఈ మోసంలో భాగస్వాములయ్యారు. వీరంతా కలిసి 8 మంది బాధితుల నుండి సుమారు ?54,65,000/- (యాభై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) వసూలు చేశారు. సేకరించిన డబ్బును తమ స్థానిక శ్రీ రామ టింబర్ డిపోలో తీసుకొని, బాధితులకు నకిలీ ఐడీలను సృష్టించి మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన క్రమంలో, కరీంనగర్ పోలీసులు కరీంనగర్ కు చెందిన నిందితులు బూర శ్రీధర్ (55), తులసి ప్రకాష్ (56), దాసరి రమేష్ (59), దాసరి రాజు (39) లను అరెస్ట్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు తరలించారు.ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అయిన వరాల లోకేశ్వర్ రావు ఇంకా పరారీలో ఉన్నాడు.



## ముఖ్య మంత్రి చేతులచే దివ్యదృష్టి వీడియో ఆల్బమ్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులు పాడిన దివ్య దృష్టి వీడియో ఆల్బమ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని తమ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పిల్లలు దివ్య దృష్టి గల. సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో ఉన్న స్తోత్రాలను కూడా అలవోకగా పడడం అభినంద నీయమని భాష సరిగా ఉచ్చరించలేని ఈ కాలంలో ఇంత స్పష్టంగా రాగయుక్తంగా స్తోత్రాలను ఆలపించడం ఆనందాన్నిచ్చిందని అన్నారు. ఎంతో కృషి అభ్యాసం ఉంటే తప్ప ఇది సాధించలేరని, చిన్నారులు వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యారంగంలో చిన్నారులను ప్రోత్సహించడం ఆదర్శనీయమని అన్నారు. వీడియో ఆల్బమ్ కు దర్శకత్వం వహించిన నంది శ్రీనివాస్, సంగీతాన్ని అందించిన కె. బి. శర్మ, సంగీత ఉపాధ్యాయురాలు సరళ, వీడియోగ్రఫీ చేసిన లక్ష్మీ గౌతమ్ లను అభినందించారు. కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు అన్నం రవిచంద్ర సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమంలో చిన్నారి గాయకులు సింధుశ్రీ, శ్రావణి, తిరుమల, అఖిల, నిత్యశ్రీ, జాహ్నవి, కల్పన, ప్రణయ్, సాయి రామ్, మణిదీప్, అక్షయ్, వరుణ్ తేజ్, మణి రతన్, లోహిత్ లతో పాటు ప్రభుత్వ బదిరుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా బస్సు ఏర్పాటుచేసి పిల్లలను కరీంనగర్ నుండి హైదరాబాద్ రప్పించి ముఖ్యమంత్రిచే వీడియో ఆల్బమ్ ఆవిష్కరణ చేయించారు.కార్యక్రమ అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి పిల్లలతో కలిసి సచివాలయం సందర్శించారు.

## రాచబాటలకు మార్గం సుగమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో మూడు ప్రధాన రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం లభించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రూ.150 కోట్లు మంజూరు చేశారు.గన్నేరువరం - కొత్తపల్లి మధ్య మానేరు నదిపై హై లెవల్ వంతెన నిర్మాణానికి రూ.77 కోట్లు మంజూరయ్యాయి. దశాబ్దన్నర కాలంగా సాగిన పోరాటానికి తెరపడనుంది.ఆర్నకొండ - మల్యాల రహదారి డబుల్ లేన్ విస్తరణకు రూ.50 కోట్లు ఆమోదమిచ్చారు. 15 గ్రామాల ప్రజలకు ఊహించని తీపి కబురు.వేములవాడ - సిరికొండ రహదారి నిర్మాణానికి రూ.23 కోట్లు కేటాయించారు. నిజామాబాద్ చేరుకునే దగ్గరి మార్గం సిద్ధం కానుంది.రాష్ట్రానికి కేటాయించిన రూ.868 కోట్లలో ఏకంగా రూ.150 కోట్లు కరీంనగర్ పార్లమెంట్‌కే రావడం విశేషం.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ - "భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తీసుకెళ్తున్నాను" అని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు తెలుపుతూ మరిన్ని రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు కేంద్రానికి పంపినట్లు వెల్లడించారు.

# సమాచార హక్కు చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**-రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం పై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మెహసిన పర్వీన్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,సమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడిన భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమిషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు.పెండింగ్ కేసులను త్వరగా డిస్పోస్ చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లక్ష్యం తొలగించాలనే ఉద్దేశంతో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం మొదలగు జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు.ఆర్టిఐ చట్టం పై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారటి, రెండవ అప్పిలేట్ అథారటి పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ తో పాటు సెక్షన్ 4 (1) (బి) వివరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకుని వస్తున్నామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని,ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు.సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. సమాజంలో వాచ్ డాగ్ లాగా సమాచార హక్కు చట్టం పని చేస్తుందని తెలిపారు . జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, 2005 లో వచ్చిన సమాచార హక్కు చట్టం కారణంగా ప్రభుత్వ పాలనలో పారదర్శకత జవాబుదారితనం పెరిగిందని అన్నారు. మండల స్థాయిలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ప్రతి కార్యాలయం కు వచ్చే ఆర్టిఐ దరఖాస్తుకు సకాలంలో సమాధానం అందించేలా అధికారులకు ఆదేశాలు అందించామని అన్నారు.ఆర్టిఐ కమిషనర్లు అందించిన సూచనలు సలహాలను సిరిసిల్ల జిల్లా లోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్నచిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోస్ చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని అన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ లు మాట్లాడుతూ, ఆర్టిఐ చట్టం ప్రజల్లో తీసుకుని వెళ్ళెందుకు వారదులుగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు.ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం సెక్షన్ 21,22 ప్రకారం ఆర్టిఐ కమిషన్ చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు.మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు.మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. సెక్షన్ 81(j) ప్రకారం వ్యక్తిగత సమాచారం మాత్రమే ఇవవవద్దని, దీనిని దుర్వినియోగం చేయవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల,వేములవాడ అదనపు ఎస్పీలు చంద్రయ్య, శేషాద్రిని రెడ్డి, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాబాయి, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 17 సెప్టెంబర్ 2025



# ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయరాదు

**- జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా - సిబ్బంది సమయపాలన పాటించాలి**

**- పెద్దలింగాపూర్ పిహెచ్‌సి, స్కూల్‌లో అకస్మిక కలెక్టర్ తనిఖీ**

**సూర్య,ఇల్లంతకుంట**

ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు.ప్రతి రోజూ ఆసుపత్రికి



వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న



వైద్య సేవల తీరుపై ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, సిబ్బంది సమయపాలన ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అందుబాటులో లేని సిబ్బంది పట్ల తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

**- గ్యాస్ స్టవ్ పైనే మధ్యాహ్న భోజనం వండాలి**

పెద్దలింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు? అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులను సందర్శించి, ఎన్ని ఎల్ఈడీ ప్యానెల్స్ వివరాలను ఆరా తీశారు. తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌలపై మాత్రమే తయారు చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టీ బోధించాలని తెలిపారు.వివిధ శాఖల అధికారులు వున్నారు.



# వేములవాడ-సిరికొండ రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు

**- సీఎంకి, కేంద్ర మంత్రికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు**

**- వేములవాడ నియోజకవర్గ ప్రజలు హర్షం**

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలసి తెలంగాణ రాష్ట్రములోని పలు రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా కోరగా, సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక మేరకు వేములవాడ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టితో వేములవాడ-సిరికొండ రోడ్డు సుమారు 18 కిలోమీటర్ల మేర వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామా శివారు 10/02 కిలోమీటర్ల నుండి కొనరావుపేట మండలం మామిడిపల్లి,బావుసాయిపేట, వట్టిమల్ల, భూక్య రెడ్డి తండా మీదుగా ఆజ్మీరా తండా శివారు 28/0 కిలోమీటర్ల వరకు సుమారు 18 కిలోమీటర్ల వరకు 23 కోట్ల కేంద్ర రహదారుల మౌలిక సదుపాయల నిధి(సీఆర్ఐఎఫ్) నిధులు మంజూరు చేశారు.



ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని స్వయంగా కలసి కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేములవాడ నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు విజయవంతం చెయ్యాలి

**- బీజేపీ నేతలు ప్రతాప రామకృష్ణ**

**సూర్య,వేములవాడ**



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర విభాగం బుధవారం భారీగా వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి 15 రోజుల పాటు సేవా పక్షం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపాలి. సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి అని ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి హనుమన్లు బిల్ల కృష్ణా హరి రేగుల రాజకుమార్ గుడిసె మనోజ్ వివేక్ రెడ్డి జవ్వాజి రాజశేఖర్ కట్కం శ్రీనివాస్ కోలా దన్ను అన్నం నరసయ్య నేరెళ్ల సాయి బుర్ర మనీష్ మెరుగు లక్ష్మి రాజం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా

**- మండల విద్యాధికారి వినయ్ కుమార్**

**సూర్య చందుర్తి**

ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుంది అని చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామానికి చెందిన మాంకాళి హరీష్ స్వాతి దంపతులు చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, విద్యార్థి గుర్తింపు కార్డులను బహుకరించగా మండలవిద్యాధికారి వినయ్ కుమార్ విద్యార్థులకు పంపిణి చేసారు.నిజామాబాద్ జిల్లాలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న హరీష్, స్వాతిలను విద్యాధికారి అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, కావున తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఉచిత విద్యతో పాటు యూనిఫామ్, పుస్తకాలు, నోట్ బుక్స్, పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తున్నదని విద్యాధికారి పేర్కొన్నారు.ఏమి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భార్గవి ఉపాధ్యాయులు రామస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాజన్న సేవలో ప్రముఖ సింగర్ వరం

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని ప్రముఖ తెలుగు గాయని వరం మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి ముందుగా కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అందరిని చల్లగా చూడు స్వామి అంటూ వేడుకున్నట్లు తెలిపారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## బొజ్జ తారకం 9వ వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దళిత సంఘాల నేత బొజ్జ తారకం 9వ వర్ధంతి వేడుకలను సిరిసిల్లలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దళిత జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి బొజ్జ తారకం 9వ వర్ధంతి వేడుకలను సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తారకం చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టు, నక్సల్స్ చర్చలలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి బొజ్జ తారకం అని అన్నారు.ఎక్కడ ఏ దళితునికి అన్యాయం జరిగిన తారకం ముందుండి పోరాడేవాడని అన్నారు.అలాంటి మహా నాయకుని ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, సిరిగిరి రమేష్,కంసాల మల్లేశం తదితరులు ఉన్నారు.

## మోదీ కానుకగా టెన్త్ విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు పురస్కరించుకుని మోదీ కానుకగా గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన 49 సైకిళ్లను మండల విద్యాధికారి సంటి గంగారాం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు కోడె రమేష్ మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్ నాయకులు గంట అశోక్ గణేష్ రెడ్డి నాగరాజు గౌడ్ దేవేందర్ గౌడ్ డాక్టర్ సత్యనారాయణ ఆంజనేయులు ప్రభాకర్ తిరుపతి రాకేష్ నర్సింలు మధు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మాల మహానాడు జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిరిసిల్ల పట్టణం పెద్దూర్‌లోని ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హాజరై మాటాడారు. ఏబిసిడి వర్గీకరణ ద్వారా మాలలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో మారు పునరాలోచించి వర్గీకరణ చట్టాన్ని సవరించాలని సూచించారు. లేనిపక్షంలో న్యాయ పోరాటాలకు సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నీరటి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ కిరణ్, ఉపాధ్యక్షుడిగా మూల కిషోర్, వంకాయల మహేష్, ప్రధాన కార్యదర్శిగా గూడ బాబు, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జిగా ఎడ్ల రాజకుమార్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్‌గా బత్తుల కమలాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి 12 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు హాజరయ్యారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల




# డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలి

## - చదువులో వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేయండి

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ గురుకుల పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.జగిత్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలను ఎమ్మెల్యే మంగళవారం ఆకస్మిక తనిఖీచేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందని ప్రస్తుతం ప్రతి రోజు అందించే మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ,అత్యదిక నిధులు మంజూరుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలను అనేక సార్లు



సందర్శించడం జరిగిందని, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేయాలని కళాశాల బాధ్యులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాస్మొటిక్,డైట్ చార్జీలు 40శాతం పెంచిందని ఎమ్మెల్యే తెలిపారు.గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్‌లు వంద శాతం పూర్తి అయ్యేవిదంగా అధ్యాపకులు చొరవ తీసుకోవాలని తెలిపారు.పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి వచ్చే ప్రయత్నం చేస్తానని, పాఠశాలలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ముఖ్యమంతి,మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్,ఇంచార్జీ ప్రిన్సిపాల్ రవి, ముకీమ్, నాజిం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళ ఆరోగ్యంతోనే శక్తివంతమైన కుటుంబం

## - జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కుటుంబంలోని మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే శక్తివంతమైన కుటుంబం సాధ్యమవు తుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు. మంగళ వారం నాడు కార్యాలయంలో వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు" ఆరోగ్య మహిళా - శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం జిల్లాలో నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మధ్యప్రదేశ్లోని ఇండోర్లో వర్చువల్ గా ప్రారంభిస్తారని అనంతరం మన జిల్లాలో మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని



తెలిపారు.ఈ కార్యక్రమం మహిళా ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో స్పెషలిస్ట్ వైద్య నిపుణులచే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరములో అవసరమైన రక్త పరీక్షలు, నోటి క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, రక్తహీనత, క్షయ వ్యాధి, సికిల్ సెల్ అనీమియా రక్త పరీక్షలు నిర్వహిస్తారు. కంటి, ఈఎన్టి, డెంటల్, సైక్రియాట్రిస్ట్, జనరల్ మెడిసిన్, చిన్న పిల్లల తదితర ప్రత్యేక వైద్య నిపుణులు వచ్చి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, డిఆర్‌డిఏ, జిల్లా పంచాయతీ శాఖ, మున్సిపల్ శాఖ,విద్యాశాఖ, ట్రైబల్, బిసి, ఎస్సి వెల్ఫేర్ సంక్షేమ శాఖల సహకారం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం & హెచ్ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డిపిఓ రవీందర్, ఆరోగ్య విద్యా బోధకులు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**సూర్య ఎండపల్లి / వెల్గటూర్**

మహిళా ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ఇంటింటా స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అతివలకు అన్ని రకాల వైద్య పరీక్షలు (మెడికల్ టెస్టు) చేసేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సిద్ధమైంది.




దానిలో భాగంగా స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అవగాహన, కార్యక్రమం, ఉంటుందని, దీనిలో మహిళలు భాగస్వాములు కావాలని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లవ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అలాగే జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మండలంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు మన జిల్లాలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెప్టెంబర్ 17, 22 అలాగే 26 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తారని ఉంటుందని, క్యాంపుకు హాజరయ్యే మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తెచ్చుకోవాలని వారు కోరారు.

# గ్రామ పాలనాధికారులకు బాధ్యతలు అప్పగింత

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని 17 గ్రామాలకు గాను 12 మంది గ్రామ పాలన అధికారులు రావాల్సి ఉండగా పదిమంది గ్రామ పాలనాధికారులు రావడంతో మంగళవారం గ్రామ పాలన అధికారులకు గ్రామాలను అప్పగిస్తూ తాసిల్దార్ వరప్రసాద్ ఉత్తర్వులను అందజేశారు. రేవెల్ల జలకు కార్యాలయంలో పనిచేయుటకు బాధ్యతలను అప్పగించగా, గుండా శ్రీనాథ్‌కు వేములకుర్తి, యామాపూర్ నక్క నాగార్జునకు అమ్మక్కపేట, డబ్బా కరం రాజేశంకు వర్షకొండ, కోమటి కొండాపూర్ సున్కెం తిరుపతికి, ఇబ్రహీంపట్నం-1, ఇబ్రహీంపట్నం-2 ఊరండి అపర్ణకు, తాసిల్దార్ కార్యాలయంలో బండేలా నాగమణికి, తాసిల్దార్ కార్యాలయంలో సూరమళ్ళ లక్ష్మణ్‌కు తిమ్మాపూర్ గోధూర్ తోగరి శేఖర్‌కు, ఏర్దండి మూలరాంపూర్ దాసమండ్ల వరలక్ష్మికి తాసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలను అప్పగించినట్లు తహసీల్దార్ వరప్రసాద్ తెలిపారు.

# ఈవీఎం గోదాము తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం దరూర్ క్యాంప్‌లో గల ఈవీఎంలను



భద్రపరిచిన గోదామును రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తనిఖీ చేశారు.ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని,నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, ఎలెక్షన్ సూపరిండెంట్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

# సాయుధ పోరాటానికి నాయకులు కమ్యూనిస్టులే

## - సిపిఐ మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్

**సూర్య మెట్‌పల్లి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులే



అని సిపిఐ మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్ అన్నారు. తెలంగాణ అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం అమరవీరులకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములకు, రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన కమ్యూనిస్టుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. ఆనాటి భూస్వాముల అకృత్యాలకు బలైపోతున్న రైతుల పక్షాన నిలిచి పోరాటాన్ని కమ్యూనిస్టు నాయకులు నడిపారని అన్నారు. ఆ పోరాటాల ఫలితంగానే సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైందన్నారు. ఈ నెల 17న తెలంగాణ విలీన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బర్ల లక్ష్మణ్, లంక శ్రీకాంత్, కార్మికులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా రాఘవపట్నం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమం, వికలాంగుల శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనటువంటి చెక్కులను 13 మంది లబ్ధిదారులకు (4,36,000/-) నాలుగు లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. చెక్కులు మంజూరు చేపించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కాసరపు ప్రవీణ్ గౌడ్, ఎయంసీ డైరెక్టర్ వూట్కూరి సురేందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొలకాని జలంధర్, చిట్యాల శ్రీకాంత్, కుంభల లచ్చిరెడ్డి, నాగులపల్లి మహిపాల్ రెడ్డి, సంధిరెడ్డి గోపాల్ రెడ్డి, కాళ్ళ రాజయ్య, ఎండ్రికాయల గంగాధర్, కాళ్ళ రమేష్, బోయపోతు రాజేశం, కోమల్ల హనుమంతు, కోల కాని లక్ష్మీరాజం, కోల కాని నరేష్, ఉత్తేం రాజు తదితరులు పాల్గొన్నారు.

# చర్మవ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని విజయవంతం చేయండి

## - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్

**సూర్య జగిత్యాల టౌన్**

మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం పది గంటల నుండి చర్మ వ్యాధుల నిర్ధారణకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. కావున ప్రజలందరూ ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో చర్మవ్యాధి నిపుణులు  పాల్గొంటారని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై మంగళవారం పట్టణంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి మసీద్ చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా ఎంబి గార్డెన్స్ వరకు పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజంలో ఆదర్శవంతంగా ఉండాలని




సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే నినాదంతో మాదకద్రవ్యాలను నిరోధించేందుకు పటిష్ట కార్యచరణ చేపట్టినట్టు తెలిపారు. మత్తు పదార్థాలు అమ్మేవారు, సేవించే వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం మాదకద్రవ్యాల నివారణ పై భారీ అవగాహన ర్యాలీ చేపట్టిన యూత్ కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్,మండల అధ్యక్షులు జడల రాజు, పెద్దపల్లి డిసీపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ లు ప్రవీణ్ కుమార్, అనిల్, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేష్, నరేష్, రాజ వర్ధన్,మానసిక వైద్య నిపుణులు వరష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, టి.ఎన్.జి.వో అధ్యక్షులు బొంకూరి శంకర్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.




# బావి భారత నిర్దేశకులు ఉపాధ్యాయులు

## - విద్యాశాఖకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

రేపటి భావి భారత నిర్దేశకులు ఉపాధ్యాయులని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖకు పెద్దపీట వేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాలులో మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెప్టెంబర్ 5 గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యా శాఖను నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల వసతుల కల్పన కోసం రూ 12 వేలకోట్ల నిధులను కేటాయించిందన్నారు. అదే గాకుండా 21 వేల ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పాఠశాలల్లో వసతుల కోసం రూ 2 కోట్లు నిధులను మంజూరు



చేయించానన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మండల స్థాయి నుండి ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని వారిని గౌరవించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గత పది సంవత్సరాల క్రితం మండలంలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించడానికి కృషి చేసి సుమారు 3 లక్షల వరకు ఖర్చు చేసిన ఘనత మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌కే దక్కిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తు నిధులను మంజూరు చేస్తున్న పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే విజయ రమణారావు శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్యే విజయరమణారావుతో పాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌ను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్ ఎనగంటి రవి, పిఆర్‌టియుటిఎస్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముంజాల హరికృష్ణ గౌడ్, కడారి నవీన్, నాయకులు పొన్నమ నేని దేవేందర్ రావు, ఓరుగంటి కొమురయ్య గౌడ్,బంగారు రమేష్, మాదాసి సతీష్, పొషాల సదానందం గౌడ్,మొగిలి సదానందం, ఆరెల్లి రమేష్, వెల్తురు రమేష్, అల్లం దేవేందర్, రానవేన శ్రీనివాస్, తాండ్ర సురేష్, నక్కల కొమురయ్య ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మానేరు వాగులో చిక్కుకున్న ఇసుక ట్రాక్టర్లు

## - 10 మందిని రక్షించిన స్థానికులు

సూర్య-సుల్తానాబాద్



మండలంలోని గట్టేపల్లి గ్రామ శివారు లోని మానేరు వాగులో మంగళవారం ఇసుక కోసం వెల్లిన ట్రాక్టర్లు, కూలీలు నీటి ఉధృతిలో చిక్కుకున్నారు. వాగులో నుండి ఇసుకను తోడేందుకు నాలుగు ట్రాక్టర్లలో పది మంది వాగు ఒడ్డుకు వెళ్లారు. అదే సమయంలో వాగులో నీటి ఉధృతి పెరిగడంతో వారు అందులో చిక్కుకు పోయారు. ట్రాక్టర్ల యజమా నులు, ఇసుక నింపే కూలీలు ట్రాక్టర్ల పైనే ఉండి పోయారు. వీరి కేకలు విన్న గ్రామస్తులు వారిని తాళ్ల సహాయంతో రక్షించి బయటికి తీసుకొచ్చారు. వాగు ఉధృతికి ఒక ట్రాక్టర్ కొట్టుకుపోయింది. ఎల్ఎండీ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున వాగు పరీవాహక ప్రాంత రైతులు, ట్రాక్టర్ల యజమా నులు అప్రమత్తంగా ఉండాలని సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ సూచించారు.

# ముదిరాజ్ సంఘ అధ్యక్షుడిగా ఊదరి లచ్చయ్య

సూర్య, మంథని రూరల్



మంథని మండలం గుంజపడుగు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఊదరి లచ్చయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున 400 కుటుంబ సభ్యులు పాల్గొని ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఊదరి బాణయ్య, ప్రధాన కార్యదర్శిగా సాదుల తిరుపతి, కోశాధికారిగా బొంతల రాజశేఖర్, పెద్ద మనుషులుగా ఊదరి శంకర్, కొంతం రాజు, మబ్బు బానయ్య, సాదుల చంద్రయ్యలను ఎన్నుకున్నారు. అలాగే గుంజపడుగు భూలక్ష్మి దేవాలయ కమిటీ చైర్మన్‌గా ఊదరి లక్ష్మణ్, వైస్ చైర్మన్‌గా మబ్బు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా సాదుల తిరుపతి, కోశాధికారిగా సాదుల శంకర్‌లను ఎన్నుకొన్నారు.ఎన్నికకు సహకరించిన కులస్తులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ముదిరాజ్ కుల సంఘం, భూలక్ష్మి దేవాలయం అభివృద్ధికి సహకరిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు.

# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

## - ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పెర్క సాగర్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులతో పాటు ఆసరా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని 4వేల నుండి 6000 వరకు పెంచుతామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ పెద్దపెల్లి పట్టణ అధ్యక్షులు పెర్క సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వ పెద్దలు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే దివ్యాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కిక్ బాక్సింగ్ పోటీలలో విద్యార్థులు ప్రతిభ

సూర్య-పెద్దపల్లి రూరల్




వరంగల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఖైలో ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలలో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి శ్రీ ఆదర్శ యుపిఎస్ స్కూల్ విద్యార్థినిలు పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు సాధించారు. వీరిలో కే.వర్షిని, వై.శాన్వి, ఎం.కృతిక, ఎస్.శ్రీహిత, పి.శాన్వి, జై. వర్షిత కిక్ బాక్సింగ్‌లో అద్భుత నైపుణ్యం ప్రదర్శించారు. పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ చిప్ప భాస్కర్, ప్రిన్సిపాల్ సుజాత, కిక్ బాక్సింగ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, హనుమకొండ జిల్లా ప్రెసిడెంట్ బండారి సంతోష్, పెద్దపెల్లి జిల్లా కిక్ బాక్సింగ్ ఇంచార్జ్ కర్ర వెంకటేష్ అభినందించారు. మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# ఆర్జీ-2లో సెక్యూరిటీ జీఎం పర్యటన

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ-2 ఏరియాలో మంగళవారం సెక్యూరిటీ జీఎం చందా లక్ష్మీనారాయణ పర్యటించారు. ఓసీపీ-3 స్టోర్స్, ఏరియా స్టోర్స్‌లను తనిఖీ చేసారు. వివరాలను తెలుసుకొని దొంగతనాలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి తగు సూచనలు చేశారు. తనిఖీలో స్టోర్స్ డీజీఎం విజయ్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మమ్మద్, జూనియర్ ఇన్స్పెక్టర్ పిపి రాజయ్య, తోట రాజేశం పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



లయన్ క్లబ్ పెద్దపెల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించన ఉచిత కంటి వైద్య శిబిరానికి దాదాపు 100 మంది వరకు హాజరైనట్లు లైన్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ బోడకుంట రామ్ కిషన్ తెలిపారు. లైన్స క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ డాక్టర్ భాస్కర్, మెడికేర్ ఐ హాస్పిటల్ రేకుర్తి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదురు సురేష్ సహకారంతో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో కంటి చూపు మందగించిన 35 మందికి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ క్యాంపు లో రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ లయన్ మహేందర్ రావు, జోన్ చైర్ పర్సన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ నీలయ్య, లయన్ కటారి విజిత్ సింహ రావు,లయన్ వరాహ గిరి, లయన్ వనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు

**- భవిష్యత్తు కోల్పోతారు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - ర్యాగింగ్ దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన**

**సూర్య జగిత్యాల**



విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని,ర్యాగింగ్ చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు, భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ఐ ఎం ఎ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడకూడదని, అలా జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని, ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. సీనియర్లు జూనియర్లకు ప్రోత్సాహం, మార్గనిర్దేశం చేయాలని కానీ భయపెట్టరాదని అన్నారు.ర్యాగింగ్ చేయడం పెద్ద నేరమని, అది బాధిత విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ర్యాగింగ్ చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు, భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు జగిత్యాల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని స్పష్టం చేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కాలేజీ నుండి బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు తప్పవని విద్యార్థులకు వివరించారు.కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని, ర్యాగింగ్ అనే దుష్ప్రవర్తనకు చెక్ పెట్టి స్నేహపూర్వక వాతావరణంలో చదువు కొనసాగించాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే ఎలాంటి భయం లేకుండా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ లు ఏర్పాటు చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి జిల్లా నర్సింగ్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పి విద్యార్థులను ప్రశ్నలు అడిగి ర్యాగింగ్ వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పరీక్షించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ రాజ్ గోపాల్, అధ్యాపకులు, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక..

**- సెస్ మేనేజింగ్ డైరెక్టర్ బిక్షపతి**

**సూర్య గంభీరావుపేట**

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక మండల కేంద్రంలోని షాదీ ఖానా లో బుధవారం నిర్వహించనున్నట్లు సెస్ మేనేజింగ్ డైరెక్టర్ బిక్షపతి తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 01.00 వరకు గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలో వున్న గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ (సెస్) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ను ఏర్పాటు చేస్తున్నమని, ఇట్టి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కు పైన తెలిపిన మండలంలోని విద్యుత్ వినియోగదారులు హాజరయి సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇట్టి వేదిక లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక-II (సి జి ఆర్ ఎఫ్ -II), నిజమాబాద్, ఛైర్ పర్సన్ హాజరు అవుతారని తెలిపారు.

## సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీని ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి

**- సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు కూడెల్లి కిరణ్ కుమార్..**

**సూర్య గంభీరావుపేట 02**



రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆన్లైన్ చేయుటకు సిఎస్సి సెంటర్లకు అనుమతినివ్వాలని జిల్లా ఉపాధ్యక్షుడు కూడెల్లి కిరణ్ కుమార్ కోరారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పౌర సేవలను, రెవెన్యూ సర్వీసులు, ఆర్టిఏ సర్వీసులు, లేబర్ కార్డు సర్వీసులు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు చేసుకుని సేవలను సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ లకు చేయుటకు అవకాశం కల్పించాలని గ్రామస్థాయిలో ప్రజలకు, పౌర సేవలను మరింత చేరువ అయ్యే అవకాశం ఉన్నందున సిఎస్సి ద్వారా చేయుటకు అనుమతిని ఇవ్వాలని అన్నారు. సిఎస్సి సెంటర్ నిర్వాహకులు గత 12 సంవత్సరాలుగా గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ సేవలను డిజిటల్ లిటరసీ మిషన్ కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్, పిఎంకెవి, వంటి అనేక కార్యక్రమాలను పట్టణ గ్రామీణ స్థాయి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ అప్లికేషన్లను చేస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటున్న మాకు రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్ అప్లికేషన్ చేసేలా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు కూడేల్లి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ అంబటి సాయి కృష్ణ, ఏడబోయిన అనిల్ పాల్గొన్నారు.

## మొక్కొన్న రైతులు కలుపు యాజమాన్యంపై అవగాహన పెంచుకోవాలి

**సూర్య ఇల్లంతకుంట**



మొక్క జొన్న రైతులు కలుపు యాజమాన్యంపై అవగాహన పెంచుకోవాలని రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అన్నారు. మంగళవారం మండలంలోని గాలిపల్లి రైతు వేదికలో కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, మండల వ్యవసాయ అధికారులతో కలిసి రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. హరిక్రిష్ణ. బి. అధ్యక్షతన "మొక్కజొన్నలో కలుపు యాజమాన్యం" మీద రైతు అవగాహన,శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కజొన్న పంటలో ఎరువుల యాజమాన్యం, చీడ పీడల సస్యరక్షణ మరియు కలుపు యాజమాన్య పద్ధతులను శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు.డాక్టర్ ఇ. రజనీకాంత్ మాట్లాడుతూ మొక్కజొన్న పంట విత్తిన 40 - 45 రోజుల లోపు కలుపు ఉధృతి లేకుండా చూసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు అని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బి. రాం ప్రసాద్ మాట్లాడుతూ మొక్కజొన్నలో ప్రధాన సమస్యగా ఉన్న కత్తెర పురుగు నివారణకు లింగాకర్షక బుట్టల ద్వారా నివారించుకోవచ్చని చెప్పారు.అనంతరం మొక్కజొన్న రైతుల పంట పొలాలను సందర్శించి తగిన సూచనలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు డా.కె. మదన్ మోహన్ రెడ్డి,డా.ఏం. రాజేంద్ర ప్రసాద్,వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారినీ అర్చన,రైతులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్

**సూర్య-చందుర్తి**



చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున హిందీ దివాస్ ఘనంగా నిర్వహించారు హిందీ దివాస్ సందర్బంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, డ్రాయింగ్, మోడల్ మేకింగ్, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జితేందర్, హిందీ ఉపాధ్యాయులు ఈగ శ్రీనివాస్ ఉపాధ్యాయులు బాలురెడ్డి, గుండబోయిన శ్రీనివాస్, లక్ష్మణ్, పావని, మహేష్, బన్నాజీ, మంద శ్రీనివాస్,కార్తీక్, సాగర్, అశోక్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రోత్సవ కరపత్రం ఆవిష్కరణ చేసిన మండలి సభ్యులు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవి నవరాత్రులు అత్యంత వైభవంగా జరుపుకోవాలని భక్తులు ప్రతి ఒక్కరు దేవి నవరాత్రులు విజయవంతం చేయాలని వారు కోరారు.గణేష నవదుర్గా మండలి, త్రిశక్తి ఆలయ సేవాసమితి అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ దుర్గా శరన్నవరాత్రోత్సవాలు తేదీ 22-09-2025 రోజున ప్రారంభమై తేదీ 02-10-2025 రోజున ముగింపు అవుతాయని వారు తెలిపారు.తేదీ 26-9-2025 శుక్రవారం రోజున పంచ మిబోనాలు నిర్వహిస్తామని,శనివారం రోజున లక్ష గాజుల అర్చన ఉంటుందని,సోమవారం రోజున సరస్వతి పూజ సందర్భంగా సామూహిక అక్షరభ్యాసాలు ఉంటాయని, అలాగే మంగళవారం రోజున దుర్గాష్టమి సందర్భంగా చండి హవనం,లక్ష పుష్పార్చన అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో కట్ట నారాయణ, కటకం గంగారాం, సంకు అశోక్, అడ్వాల ప్రభాకర్,టియూడబ్ల్యూజెహెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, కోరుట్ల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, చిట్యాల సాయి కృష్ణ, మిట్టపల్లి రమణ,నామాల రాకేష్,ఉదయం శ్రీనివాస్, బిజెపి నాయకులు కస్తూరి లక్ష్మీనారాయణ,బెక్కం అశోక్, అడ్వకేట్ కస్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడిన వారిపై కేసు నమోదు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడిన మెట్పల్లి మండలం జగ్గసాగర్‌కు చెందిన పల్లికొండ ప్రవీణ్ తో పాటు మరి కొందరిపై మంగళవారం కేసు నమోదు చేసినట్టు పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. వీరు కలెక్టరేట్ గేటు లోపటికి చొచ్చుకు వచ్చి మా చెరువులు మాకు కావాలి అని, మా చెరువులపై మాకు హక్కులు కల్పించకపోతే ఆత్మహత్య చేసుకుంటాం అంటూ అధికారులను బెదిరిస్తూ ఎవరికి కనపడకుండా వారి వెంట బాటిల్లో తెచ్చుకున్న పెట్రోల్ మీద పోసుకుంటామని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉండగా అడ్డుకోవడానికి వెళ్లిన పోలీస్ సిబ్బంది పైన కూడా పెట్రోల్ పడిందన్నారు. అక్రమంగా కలెక్టరేట్ లోపటికి ప్రవేశించి అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ పెట్రోల్ పోసుకుని చనిపోతానని బెదిరించి పోలీసులపై పెట్రోల్ పడడానికి కారణమైన సదరు వ్యక్తులపై జగిత్యాల టౌన్ కానిస్టేబుల్ విజయేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ సబ్ఇన్స్పెక్టర్ కే. కుమారస్వామి కేసు నమోదు చేశారని వివరించారు.

## కేశన్నపల్లెలో వైద్య శిబిరం

**సూర్య. ఇల్లంతకుంట**




మండలం లోని కేశన్నపల్లె గ్రామంలో గాలిపల్లి పల్లె ధవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారినీ డాక్టర్ రజిత ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు అరికట్టడంలో భాగంగా కేసన్నపల్లి గ్రామ పంచాయతీ భవనంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా 64 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు పల్లె దావఖాన వైద్యాధికారి కట్ట రమేష్ తెలిపారు.జ్వరం లక్షణాలు, బిపి, షుగర్ వున్న వారికి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గాలిపల్లి పల్లె దవాఖాన పరిధిలోని 5 గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ డ్రై డే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో గాలిపల్లి పల్లే దవఖాన ఏ ఎన్ ఎం కవిత,ఆశాలు రుజన, లక్ష్మి, సరిత, ప్రజలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజనీర్లు దేశ ఆర్థికాభివృద్ధికి పిల్లర్ల లాంటివారు

## - ఆవోప రాష్ట్ర సలహాదారు గంజి స్వరాజ్ బాబు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ ఆవోప ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆవోప సలహాదారు గంజి స్వరాజ్ బాబు మాట్లాడుతూ ఇంజనీర్ల సేవలు దేశ ఆర్థికాభివృద్ధికి పునాదులని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు నలుమాసు సుదర్శన్ విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ దేశభక్తితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశేష సేవలందించిన శ్రీనివాస రావు గుప్తా (SE-IRRIGATION), బాల ప్రసాద్ దే (TRANSCO), తంగడపల్లి రమేష్ (AE- TRANSCO), నలుమాచు అఖిల (AEE-మిషన్ భగీరథ), కొండూరి వరుణ్ (DE-మున్సిపల్ & పబ్లిక్ హెల్త్), దోమకుంట్ల శ్రీనివాస్ (DE- TRANSCO), పెద్ది ప్రమోద్ కుమార్ (సివిల్ ఇంజనీర్), రిటైర్డ్ ఇంజనీర్లు కొంతం కృష్ణమూర్తి (CE-IRRIGATION), రాచర్ల వసంతం (CE-IRRIGATION), గోలి అశోక్ (రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్) తదితరులను సన్మానించారు.కార్యక్రమానికి బీవీ ప్రవీణ్ కుమార్, అయిత యోగేంద్ర ప్రసాద్ కన్వీనర్లుగా వ్యవహరించగా, పుల్లూరు రవీందర్ విశ్వేశ్వరయ్య జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, పివి రామకృష్ణ, ట్రస్ట్ అధ్యక్షుడు కట్కూరి సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి వల్లాల సత్యనారాయణ, కోశాధికారి కట్కూరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు రాములు, చంద్రమౌళి, ముత్యాల సతీష్, కృష్ణమూర్తి, మాదూరి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వానికి వ్యతిరేకంగా

# పుట్టిందే తెలంగాణ సాయుధ పోరాటం

## - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి

**సూర్య తిమ్మాపూర్**




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ అనబేరి ప్రభాకర్ రావు విగ్రహానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం సిపిఐ పార్టీ జెండా ఎగరవేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలంపల్లి పులిబిడ్డ పోరు తల్లి ముద్దుబిడ్డ కామ్రేడ్ అనబేరి ప్రభాకర్ రావు గారి సొంత గ్రామమైనటువంటి పోలంపల్లి గ్రామంలో సిపిఐ పక్షాన భారీ ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం గర్వకారణంగా ఉంది అన్నారు .వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వానికి వ్యతిరేకంగా అణచివేతకు వ్యతిరేకంగా దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేసిన వీరుడు అనభేరి అని కొనియాడారు నాటి అమరుల త్యాగాలు గుర్తుండేలా ఈ ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాలలో వారి చరిత్రను ముద్రించాలని హైదరాబాద్ ట్యాంక్ బండి పైన అనభేరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొన్నగంటి కేదారి, తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, మండల సహాయ కార్యదర్శి సూరం మల్లేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టల శ్రీనివాస్, పోలంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి మూత్తా ఎల్లస్వామి, పోలంపల్లి మాజీ ఎంపీటీసీ బండారి రమేష్, మొగిలిపాలెం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కాంతాల తిరుపతిరెడ్డి, పర్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి రమేష్, ఇంద్ర నగర్ గ్రామ శాఖ కార్యదర్శి గంగిపల్లి శంకర్, కొత్తపెల్లి గ్రామ శాఖ కార్యదర్శి పార్నంది రాజకుమార్, నాయకులు మర్రి కొమురయ్య,సాయిల తిరుపతి, భద్రయ్య, కుమార్, సారంగపాణి, సదానందం, మహిళలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## "ది జీనియస్ అరేనా - 2025" చెస్ టోర్నమెంట్‌లో అద్వితఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**సూర్య కరీంనగర్**




అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మళ్ళీ తమ అసాధారణ ప్రతిభతో పాఠశా లకు గౌరవాన్ని తెచ్చిపెట్టారు. జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టా త్మకమైన "ది జీనియస్ అరేనా-2025" చెస్ టోర్నమెంట్‌లో వారు అద్భుత విజయాలు సాధించారు. కే.ఆరాధ్య (5వ తరగతి)-గర్ల్స్ అండర్-14 కేటగిరీలో మొదటి బహుమతి సాధించింది. తన వ్యూహపర మైన నైపుణ్యం, దృఢ సంకల్పాన్ని అద్భుతంగా ప్రదర్శించింది.డి. చార్వి (EY3)-గర్ల్స్ అండర్-7 కేటగిరీలో రెండవ బహుమతి సాధించి, చిన్న వయసులోనే పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.పాఠశాల చైర్మన్ కొమ రయ్య సౌగాని విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు సహనం, నాయకత్వం వంటి విలువలను అలవర్చుతాయని అన్నారు. డైరెక్టర్ అనుదీప్ సౌగాని విద్యార్థులను అభినందిస్తూ, వారి కష్టపాటు, పట్టుదలను ప్రశంసించారు. ఇతర విద్యార్థులు కూడా వీరి విజయాలను ప్రేరణగా తీసుకొని, విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలలోనూ ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్ విద్యార్థుల పట్టుదలతో పాటు కోచ్‌లు, తల్లిదండ్రుల అద్భుతమైన సహకారాన్ని కొనియాడారు. ఈ విజయం, విద్యార్థు ల సమగ్ర అభివృద్ధిని పెంపొందించేందుకు, వివిధ రంగాలలో ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశాలు కల్పించే పాఠశాల సంకల్పానికి నిదర్శనం అని వారు అన్నారు.

## ఎస్.జి.ఎఫ్ జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించిన శ్రీ చైతన్య డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



15.09.2025 రోజున నిర్వహించిన అండర్-17 బాలుర విభాగం వాలీబాల్ టోర్నమెట్లో జిల్లాకు చెందిన 16-మండలాలు పాల్గొనడం జరిగింది. అందులో తిమ్మాపూర్ మండలానికి చెందిన శ్రీ చైతన్య డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమీ 6 విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి తిమ్మాపూర్ మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపడం జరిగింది.ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత (చైర్మెన్) యం. రమేష్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఇదే క్రీడా స్పూర్తితో మా విద్యార్థులు దాదాపు 16 రకాల క్రీడా విభాగాలలో పాల్గొంటారని తద్వార మండలాని..జిల్లాకు, రాష్ట్రానికి నేతృత్వం వహిస్తారని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా జాతీయ స్థాయి కోకోకి ఎంపికైన విద్యార్థి కె. రాహుల్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. రాహుల్ ఈ నెల 29న మధ్యప్రదేశ్లోని గ్వాలియర్‌లో జరగబోయే 13వ జాతీయ పోటీలలో పాల్గొంటున్నాడు. అతనికి ప్రోత్సాహకంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి నగదు బహుమతి ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, డిఫెన్స్ కాలేజి ప్రిన్సిపల్ పల్లె శ్యాంసుందర్ రెడ్డి, ఎజియం శ్రీనివాస్, కోచ్‌లు శివరామక్రిష్ణ, సందీప్‌లు పాల్గోనడం జరిగింది.

## నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందజేస్తాం

**- నిర్వాసితుల కోసం రూ.23 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు. గంగాధర మండలం నారాయణపూర్, మంగపేట గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగా ధరలోని ప్రజా కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం అందించడానికి ప్రభుత్వం రూ. 23 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి నిర్వాసితులు ఆందోళనకు గురికావద్దని, అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## శిశు సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ అశ్విని వాకాడే తనిఖీ

**సూర్య కరీంనగర్**



మహిళా-శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ చైర్‌పర్సన్ అశ్విని వాకాడే తానాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలను నిశితంగా పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.వెంకట్ ఫౌండేషన్ బాల గోకులం, సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్, ఓపెన్ షెల్టర్ సంరక్షణ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అర్బన్ సబితా కుమారి, డిసిపిఓ పర్వీన్, జిల్లా తనిఖీ కమిటీ సభ్యులు, డిసిపియు సిబ్బంది పి. శాంత, తిరుపతి, తేజస్విని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్. గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆటోనమస్ కాలేజీ బోటనీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం-2025ను నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ ఓజోన్ పొర మన భూమికి రక్షణ కవచమని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. విభాగాధిపతి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, డా. అర్చనా గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా పాల్గొన్నారు. అధ్యాపకులు ఆర్. రాధాకృష్ణ, డా. పడాల తిరుపతి, శ్రీమతి కలాజ్యోతి, డా. బుంగా తిరుపతి, స్వరూప రాణి, తజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యాసరచన, పోస్టర్, ఫేస్ పెయింటింగ్, నినాదాల పోటీల్లో. ప్రమీలా, సాయి హర్షిత, ఇర్ఫాన్, మనసా, అక్షయ భవాని, త్రిషా, మనీషా, నిషన్య విజేతలుగా నిలిచారు. చివరగా బహుమతులు ప్రదానం చేశారు.

## ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు జి.స్ఫూర్తి, డి.శ్రీహితలు ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వాలీబాల్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రీడ అని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మెరుగు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. విజేతలకు పుష్పగుచ్ఛాలతో సత్కారం చేశారు.

# లక్ష సాధనలో బ్యాంకర్లు సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




లక్ష సాధనలో బ్యాంకర్లు సహకరించాలి అని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ జిల్లా స్థాయిలో వార్షిక ఋణ ప్రణాళిక అమలుపై నివేదికను సమర్పించారు. జిల్లాలో మొత్తంగా 8847.86 కోట్లు లక్ష్యంగా నిర్ధారించగా, జూన్ 2025 నాటికి 1,875.10 కోట్లు అందజేయబడి, ఇది 21 శాతం సాధనగా ఉంది. వ్యవసాయ రంగం: మొత్తం లక్ష్యం 5,310.31 కోట్లు కాగా, 1,011.88 కోట్లు పంపిణీ చేయబడి, 19.06% సాధన నమోదైంది. పంట రుణాలు: లక్ష్యం 2,631.45 కోట్లు, సాధన 583.52 కోట్లు (22.17%). వ్యవసాయ టర్మ్ లోన్లు: లక్ష్యం 2,376.96 కోట్లు, సాధన ?321.58 కోట్లు (13.53%). ఎం ఎస్ ఎం ఈ రంగం: లక్ష్యం 996.28 కోట్లు, సాధన 274.30 కోట్లు (27.53%).ముద్రా యోజన కింద 285.07 కోట్లు 34,249 లబ్ధిదారులకు అందజేయబడింది. ఇతర ప్రాధాన్యత రంగం: లక్ష్యం 2,165.52 కోట్లు, సాధన 548.76 కోట్లు (25.34%). మొత్తం ప్రాధాన్యత రంగం: లక్ష్యం 6,682.34 కోట్లు, సాధన 1,326.34 కోట్లు (19.85%). జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్ని బ్యాంకులు పంట రుణాల రీన్యువల్‌ను వేగవంతం చేయాలి అని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను ప్రతినెలా నిర్వహించాలని నిర్ణయించారు.జిల్లాలో రుణాల పంపిణీ సానుకూలంగా కొనసాగుతున్నప్పటికీ, కొన్ని రంగాల్లో మరింత శ్రద్ధ అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కోసం బ్యాంకులు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్,జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి కిషోర్,జిల్లా అగ్రికల్చర్ అధికారి భాస్కర్,ఇండస్ట్రియల్ జీఎం యాదగిరి, డిఆర్డిఏ అధికారులు, బ్యాంకు మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యను బోధించాలి

## - ఉపాధ్యాయులలో ఉన్న నైపుణ్యాలను పెంచేందుకే టిఎల్ఎం మేళా
## - ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భవిత కేంద్రం,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యను బోధించేందుకు వీలుగా ఉపాధ్యాయులలో నైపుణ్యాలను పెంచేందుకు టిఎల్ఎం మేలను నిర్వహించామని ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఎస్ఈ ఆర్టి డైరెక్టర్ గాజర్ల రమేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయిలో విద్యా బోధనకై ఏర్పాటు చేసిన ఆక్సిలరేషన్ లెర్నింగ్ (ఏఎక్స్ఎల్) ల్యాబ్ ను పరిశీలించారు.అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భవిత కేంద్రంలో దివ్యాంగులకు అందిస్తున్న సేవలను ఐఈఆర్పి,ఫిజియోథెరపీ



డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్న మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళాను జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా టీ ఎల్ ఎంలను ఏ విధంగా ఉపయోగిస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే టిఎల్ఎం ఉపయోగించడం ద్వారా విద్యార్థులలో ఎలాంటి విద్య సామర్థ్యాలు పెంపొందుతాయని వారిని అడిగి తెలుసుకున్నారు.ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉపాధ్యాయులను అభినందించారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో బాస మధుసూదన్‌లు ముఖ్యఅతిథిగా హాజరై టిఎల్ఎం మేళాను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి,మండల విద్యాధికారి పావని, మండల నోడల్ అధికారి రాజయ్య, చిగురుమామిడి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ఆయా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు నాయకులు చిట్టమల్ల రవీందర్,పూల లచ్చిరెడ్డి,జిల్లెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

## - ఎమ్మెల్యే విజయరమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వెండి, బంగారం వృత్తిలో రాణిస్తున్న స్వర్ణకారుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం సిరి ఫంక్షన్ హాలులో వెండి, బంగారు వర్తక సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, స్వర్ణకార భవన అభివృద్ధికి రూ.15 లక్షల వరకు నిధులు మంజూరు చేయిస్తానని వేధిక మీదుగా హామీ ఇచ్చారు. స్వర్ణకారుల ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సైతం పలు కార్యక్రమాలను చేపట్టడానికి సిద్ధంగా ఉందన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన కులబాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజు, కోశాధికారి బాణాల లక్ష్మణ్, గౌరవాధ్యక్షులు కాసర్ల నరసింహచారి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వంగల రమేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుగ్గిల రవీంద్రచారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు విజయగిరి శ్రీనివాస్, ఎర్రోజు రాజేంద్రప్రసాద్, శ్రీరామోజు రాజు, చంద్రమౌళి, పొలాస సత్యనారాయణ, ప్రభాకర్, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ కోర్టు కోసం ప్రణవ్‌కు విజ్ఞప్తి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ కోర్టు ను ఏర్పాటు చేయాలని కోరుతూ జమ్మికుంట ప్రాంత న్యాయవాదులు మంగళవారం హుజరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితేల ప్రణవ్ బాబుకు వినతి పత్రం అందించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ప్రణవ్‌ను జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదులు కలసి జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాలను కలుపుకొని జమ్మికుంటలో ప్రధమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని, ప్రణవ్ బాబు ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి ప్రణవ్ స్పందిస్తూ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి జమ్మికుంటలో కోర్టు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని న్యాయవాదుల కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మోలుగూరి సదయ్య, ఏ బూసి లింగారెడ్డి,



పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ, మొలుగూరి సదయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, ముంజల విజయ్ , పింగిలి రమేష్ , సుకన్య, శ్రీరామ్ శిరీష, అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, అప్పని రాజు, పిట్టల రాజేష్, ముంజాల విజయ్, మోరే కళ్యాణ్, గుండ వరప్రసాద్, నవీన్ కుమార్, మారపల్లి శ్రీధర్, దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేశ్వర రావు స్ఫూర్తితో నేటి యువత నడవాలి

## - ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన రాజ్యసభ మాజీ సభ్యులు వొడితల రాజేశ్వర రావు స్పూర్తితో నేటి యువత ముందుకు నడవాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ చౌరస్తాలో మాజీ ఎంపి రాజేశ్వర రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ప్రణవ్ బాబుతో సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, ఆయన అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా త్రాగు నీటికి, విద్య పరంగా అనేక సేవలు రాజేశ్వర్ రావు అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తాత ఆశయాలను కొనసాగిస్తూ విద్య, ఉద్యోగ కల్పనలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# దేశప్రజల ప్రయోజనం కోసమే జీఎస్టి స్లాబుల తగ్గింపు

## - జీఎస్టీ ప్రచార అభియాన్ కన్వీనర్ అమరగాని ప్రదీప్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దేశప్రజలకు పెద్దమొత్తంలో ప్రయోజనం కలిగించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం జిఎస్టి స్లాబులను కుదించిందని నెక్స్ట్ జెన్ జిఎస్టి ప్రచార అభియాన్ జిల్లా కన్వీనర్ అమరగాని ప్రదీప్ కుమార్ తెలిపారు. నెక్స్ట్ జెన్ జిఎస్టి ప్రచార అభియాన్ జిల్లా కన్వీనరుగా ఎన్నికైన ప్రదీప్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జిఎస్టి స్లాబుల తగ్గింపు ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలు, ఆర్థిక స్థిరత్వంపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో ఈ ప్రచారాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన కమిటీ నియమించడం జరిగిందని ప్రదీప్ తెలిపారు. కమిటీలో సభ్యులుగా కోమళ్ళ మహేష్ (7013587729), మత్స్యగిరి రాము (7997435061), గుడ్ల వెంకటేష్ (9676047573) నియమితులయ్యారని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిఎస్టి స్లాబుల వల్ల దేశ ప్రజలకు కలిగే లాభాల గురించి అవగాహన కోసం 9441135425 నంబరును సంప్రదించవచ్చునని ప్రదీప్ కుమార్ తెలిపారు.

# ఆకట్టుకున్న మండల స్థాయి టిఎల్ఎం మేళా

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని వివిధ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల నుండి తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులను బోధించడానికి అవసరమైన బోధనోపకరణాలను మండల పరిధిలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అద్భుతంగా తయారు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోర్కల్ నందు నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళాకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి సుద్దాల శోభారాణి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థం కావడానికి లో కాస్ట్.... నో కాస్ట్‌తో తయారు చేసిన బోధనోపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటారని తెలియజేశారు. వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చాలా తక్కువ ఖర్చుతో ఉపయోగకరమైన బోధనోపకరణాలు తయారు చేశారని, ఈ సందర్భంగా వారందరికి అభినందనలు తెలియజేశారు. న్యాయ నిర్ణేతలుగా తిరుపతి రెడ్డి, అమరేందర్, శ్రీకాంత్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, చంద్రశేఖర రావు, కరుణాకర్ రెడ్డి, నాగిరెడ్డి, మధు, జ్యోతి, విమల, శారద పద్మావతి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# రెస్క్యూ పోటీలలో మొదటి స్థానం...

## - అభినదించిన జీఎం కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి జోనల్ స్థాయి రెస్క్యూ పోటీలలో ఆర్జీ-2,ఆర్జీ-3,అడ్రియాల గ్రూప్ రెస్క్యూ టీమ్ (ఓవరాల్ మొదటి స్థానం) విజయకేతనం ఎగరవేసాయి. ఈ టీంను మంగళవారం ఏ.ఎల్. పీ జీఎం కొలిపాక నాగేశ్వర్ రావు అభినందించారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ రజాకార్ల పార్టీలు.

**- విలీనం, ప్రజాపాలన కాదు ముమ్మాటికి విమోచనమే.. - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ .**

**సూర్య, జగిత్యాల:** మతోన్మాద రజాకార్ల అత్యాచారాలు, అణచివేత నుండి విమోచనం పొంది తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న సెప్టెంబర్ పదిహేడు రోజును ప్రజా పాలన దినోత్సవం గా ప్రకటించడం సిగ్గుచేటని తెలంగాణ ఉద్యమకారులను, ప్రజలను అవమానించడమే నని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ పార్టీగా ఉన్నప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నైజాం పాలనలో హైద్రాబాద్ సంస్థానంలో ఉన్న కర్ణాటక,మహారాష్ట్రలోని జిల్లాల్లో అక్కడి ప్రభుత్వాలు ఆయా జిల్లాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతున్నప్పుడు తెలంగాణలో ఎందుకు జరపరని మాట్లాడిన బిఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చాక మాట మార్చి నిజాం కింగ్ అని పొగిడి కేవలం ఎంఐఎం పార్టీకి భయపడి విలీన దినోత్సవంగా జరిపారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతు ఎంఐఎం



పార్టీకి తలొగ్గుతూ ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించారని అన్నారు. విలీనం అంటే రెండు రాజ్యాలు పరస్పర అంగీకారంతో కలిసి పోవడమని ప్రజాపాలన అంటే ప్రజలు మెచ్చిన విధంగా పరిపాలించడమని అన్నారు.కానీ నైజాం పాలన నిరంకుశ పాలన అని మతోన్మాది ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్లు హిందూ స్త్రీలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు,దోపిడీలు చేశారని భర్తలను కట్టేసి వారి ముందే భార్యలను మానభంగాలు చేశారని ఎదిరించిన భర్తలను తుపాకీ తూటాలకు బలి చేశారని భార్యల ముందే భర్తలను ఉరితీసారని అన్నారు.బతుకమ్మ పండుగకు హిందూ స్త్రీలను వస్త్ర వివస్త్రలను చేసి బతుకమ్మ ఆడించి పైశాచిక ఆనందాన్ని పొందిన రజాకార్ల పాలన ప్రజాపాలన ఎలా అవుతుందని ప్రశ్నించారు.అందుకు గాను తెలంగాణ ప్రజలు నైజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని అన్నారు.నైజాం దుచ్ఛర్యలను నిరసిస్తూ అప్పటి కేంద్రహోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హెచ్చరిస్తూ లేఖలు రాస్తే అప్పటి నైజాం ఒప్పుకోనందున తెలంగాణ రాష్ట్రంపైకి భారత సైన్యాన్ని పంపి తెలంగాణ ప్రాంతాన్ని నాలుగు వైపులా ముట్టడిస్తే సైనిక చర్యకు భయపడ్డ నైజాము సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు లొంగిపోయారని అన్నారు.కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రాజకీయ పార్టీలు కాదని అవి రజాకార్ల పార్టీలని ఎద్దేవాచేశారు.తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి భారతదేశంలో కలిపి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను పీల్చుకునే విధంగా విజయం సాధించిన రోజు ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సవమేనని కాబట్టి విమోచన దినోత్సవంగానే అధికారికంగా జరపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షుడు వరద రాము బిజెవైయం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే**

**సూర్య, గన్నేరువరం** గన్నేరువరం మండలానికి చెందిన 39 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 10,40,500 రూపాయలు విలువ చేసే చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ



చేశారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామంలోగల రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరు కోసం ఎదురు చూడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వెనువెంటనే నిధులు మంజూరు చేస్తూ పేదలకు చేదోడువాదోడు నిలుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 19 విడుతలుగా చెక్కులు పంపిణీ చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల తహశీల్దార్ నరేందర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి, మాతంగి అనిల్ తోపాటు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.గన్నేరువరం మండలం ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. గన్నేరువరం గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి పెద్దమ్మ చింతల వజ్రమ్మ, మాదాపూర్ గ్రామ కాంగ్రెస్ నేత గొడుగు స్వామి తండ్రి అయిలయ్య, గునుకుల కొండాపూర్ లో న్యాలపట్ల నర్సవ్వ మరణించగా, వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పులి కృష్ణ, కొమ్మెర దేవేందర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మాతంగి అనిల్ తదితరులు ఉన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడు క్షేమం

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.** తమను కొడుకు, కోడలు పట్టించుకోవడం లేదంటూ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆత్మ హత్యకు యత్నించిన వృద్ధుడు క్షేమంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రంగి గ్రామానికి చెందిన అజ్మీరా విఠల్, తన భార్య తో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చారు. తనను, తన భార్యను కొడుకు, కోడలు పోషించడం లేదంటూ గడ్డి మందు తాగాడు.వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ వృద్ధుడిని తన వాహనంలో జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించాలని సూచించారు. వైద్యులు ఐ సీ యూ లో ఉంచి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, బీపీ, పల్స్ బాగానే ఉన్నాయని డీఎంహెచ్ఓ తెలిపారు. ఆరోగ్య బులిటెన్ విడుదల చేశారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

**సూర్య, వీణవంక** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపిని తరిమి కొట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సంకరి



సంపత్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం వార్షికోత్సవ సందర్భంగా స్థానిక వీణవంక బస్టాండ్ చౌరస్తాలో అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మండల సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సంకరి సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట చరిత్రను వక్రీకరించి రాజకీయంగా వాడుకోవాలని బిజెపి కుట్ర చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పోరాటం ఎందుకోసం జరిగింది అనేది పోరాటంలో పాల్గొన్న ప్రజలను అడిగితే తెలుస్తుందని, కానీ ఆ పోరాటంలో పాల్గొనని బిజెపికి ఏం తెలుస్తుంది...? అని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఐదు సంవత్సరాల పాటు జరిగిందని, ఈ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు వీర మరణం పొందారని అన్నారు. ఈ పోరాట ఫలితంగా భూస్వామి నుండి కమ్యూనిస్టు పార్టీ పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిందని, వేలాది గ్రామాలను గ్రామ స్వరాజ్యాలుగా ప్రకటించిందని అన్నారు. ఈ సాయిధ పోరాటాన్ని తట్టుకోలేక నిజాం ప్రభుతోక ముడుచుకొని నెహ్రూ దగ్గర చీకటి ఒప్పందం చేసుకుని విలీనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ వీర తెలంగాణ, సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలు సాధించేందుకు ఈ రాష్ట్రంలో భూ పోరాటాలు, కూలీ పోరాటాలు, సామాజిక పోరాటాలు, ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎన్. ఓదెలు, వై. రమేష్, కే. రాజు, ఏ. రాజు, కె. రాజు, ఎస్. రాజేందర్, ఎం. మేఘనత్, కె. కుమార్, కె. రాజేష్, కె. శివ, ఎన్. రాజయ్య, ఎం. ఐలుకోము, ఆర్. సాగర్. జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాలలో అధికారుల పర్యటన

**సూర్య, హుజురాబాద్ రూరల్** హుజురాబాద్ మండలం సిర్సపల్లి, వెంకట్రావు పల్లి, సింగాపూర్ గ్రామాల్లో మంగళవారం శాస్త్రవేత్తలు, అధికారులు పలువురి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డి. శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ వ్యవసాయ అధికారి భూమి రెడ్డి, ఏఈఓపి సతీష్ రెడ్డి, రైతులు వంగల వెంకట రెడ్డి, సాయిరాం లు కలిసి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. దీనిలో భాగంగా వరిలో ఆకు నల్లి, పాము పొడ తెగులు, దోమపోటు ఉన్నట్లు గమనించారు. ఆకు నల్లి నివారణకు మార్కెట్ లో లభ్యమయ్యే ఒబెరాన్ మందును ఒక మిల్లీ లీటర్/ లీటర్ నీటికి కలిపి దీనితో పాటు టిల్ట్ అనే మందును 1 మిల్లీ లీటర్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, పాము పొడ తెగులు నివారణకు కాంటాఫ్ ప్లస్ -2 మిల్లీ/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా నేటివో మందును - 100 గ్రా/ఎకరాకు కలిపి పిచికారి చేయాలి, దోమపోటు నివారణకు చెస్-120 గ్రా/ఎకరాకు లేదా పెక్సలాన్ -97 మిల్లీ/ఎకరాకు కలిపి పంట పై నుండి కింది వరకు తడిచేలా పిచికారి చేయాలి అన్నారు. మందులను ముందు జాగ్రత్తగా పిచికారి చేస్తే రైతులు పెట్టుబడి తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చు అని అన్నారు.

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో మెడల్స్ సాధించిన కాకతీయ పాఠశాల విద్యార్థులు

**సూర్య, కరీంనగర్** కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో మరొసారి క్రీడారంగంలో పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు. ఇటీవల అనగా సెప్టెంబర్ 14న కరీంనగర్ లోని రేకుర్తిలో గల ఒక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025లో పాల్గొని మొత్తంగా 23 పథకాలు సాధించడం విశేషం. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది పోటీదారులు పాల్గొన్న సందర్భంలో కాకతీయ స్మార్ట్ కిడ్స్ విద్యార్థులు అత్యుత్తమ క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, కృషి కనబరిచి విశేష విజయాన్ని సాధించారు.వారి ఈ ప్రదర్శనను గుర్తించి కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం విద్యార్థులను స్వయంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "క్రమశిక్షణతో, నిబద్ధతతో కృషి చేస్తే భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటగలరు" అని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.ఆ తర్వాత పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ "మా విద్యార్థులు 23 పథకాలు సాధించడం పాఠశాలకే గర్వకారణం తల్లిదండ్రుల ప్రోత్సాహం గురువుల కృషి, విద్యార్థుల పట్టుదలతో ఈ విజయాలు సాధ్యమయ్యాయి.పాల్గొన్న మొదటి టోర్నమెంట్ లోనే ఇంతటి ప్రతిభ కనబర్చినందుకు చాలా సంతోషాన్ని వ్యక్త పరిచారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేలా క్రీడారంగంలో పూర్తిస్థాయి సహకారం అందిస్తాం" తెలిపారు. ఆ తర్వాత పథకాలు సాధించిన విద్యార్థులు అందరిని పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమములో అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ గున్నాల అర్చన, వైస్ ప్రిన్సిపల్ పెద్ది సందీప్, కరాటే ఇన్స్ట్రక్టర్లు ప్రసన్న కృష్ణ, దేవేందర్ లు, అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా పాఠాలు సులభతరం

**- కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి** టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా పాఠాలు సులభతరంగా బోధించవచ్చని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు.



మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కార్యక్రమం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజురోజుకు సాంకేతికత వేంగంగా విస్తరిస్తోందని అందువల్ల విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు సాంకేతిక విద్య అందించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. తరగతి గదులలో విద్యార్థులకు పాఠాలు సులభతరంగా బోధన చేసే విధంగా టిఎల్ఎం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.వెనుకబడిన విద్యార్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా పాఠాలు బోధించాలని మరియు టి ఎల్ ఎం తప్పనిసరిగా వినియోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా రీడింగ్, రైటింగ్ లకొరకు టిఎల్ఎం వినియోగించు కోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి 10 మంది బెస్ట్ టిఎల్ఎం ల ద్వారా 200 ప్రదర్శనలు ఇచ్చారని, స్టేట్ లెవెల్ ప్రదర్శనకు జిల్లా నుండి 8 మందిని ఎంపిక చేసి పంపిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్,జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ లు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొడిమ్యాల మండల నాయకులు

**సూర్య, కొడిమ్యాల** జగిత్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గా నూతనంగా నియమించబడిన బి.రాజాగౌడ్ ని జగిత్యాల జిల్లా స.హ. చట్టం అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్, జిల్లా బిజెపి మాజీ కార్యదర్శి కిషన్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా వారికి వెంకటేశ్వర స్వామి చిత్రపటమును అందజేశారు. జిల్లాలో మండల కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం కింద ఇచ్చిన దరఖాస్తులకు కాలయాపన చేయకుండా తగిన సమాచారం సకాలంలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారిని కోరారు.అదేవిధంగా రాబోయే బతుకమ్మ పండుగ దసరా ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయడము, పారిశుద్ధ్యము పై దృష్టి సారించుటకు పంచాయతీ కార్యదర్శులను ప్రత్యేక అధికారులను ఆదేశించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

# యూరియా కొరతపై ఈటలకు అవగాహన లేదా...?

## - రైతులను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు - కాంగ్రెస్ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

మంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపిగా సుదీర్ఘ అనుభవం ఉన్న ఈటల రాజేందర్ కు యూరియా కొరత పై అవగాహన లేదా అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యూరియా కొరత పాపం కేంద్రానిదేనని, ఈ విషయంలో మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ వ్యాఖ్యలు సరికావని అన్నారు. రాజకీయాలకంటే రైతుల ప్రయోజనాలు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యం అని అన్నారు. దేశంలో, రాష్ట్రాలకు యూరియా సరఫరా చేసేది కేంద్ర ప్రభుత్వం అని, అది బిజెపి ఎంపిలే చెప్పారని, దానికి విరుద్ధంగా మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్థ రహితమని, కేవలం తెలంగాణనే కాకుండా పక్కన ఉన్న బిజెపి, ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూడా యూరియా కొరత ఉందని, ఈ విషయంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రణాళికబద్ధంగా యూరియా సరఫరా కోసం



కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పుడు కూడా పంపామని కేంద్రం నుండి రావాల్సిన యూరియా ఇవ్వలేదని అన్నారు. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూరియా విషయంలో పిట్ట కథలు చెప్తున్నారని, వారి మాటలు చూస్తే బిజెపి, బిఆర్ఎస్ ములాఖాత్ బయటపడుతుందని, కేటీఆర్ వ్యాఖ్యలు కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అవినీతి జరిగిందని బహిరంగంగా ఒప్పుకున్నారని, కాళేశ్వరం విషయంలో చిన్న స్థాయి ఉద్యోగి దగ్గరే వందల కోట్లు దొరికితే.... ప్రాజెక్ట్ రూపకర్త అని చెప్పే కేసీఆర్, కేటీఆర్ దగ్గర ఇంకా ఎన్ని కోట్లు దొరుకుతాయని ప్రశ్నించారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని, దానికి అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశారని, 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నారని, మళ్ళీ యూరియా కోసం అడిగారని అన్నారు. రైతుల విషయంలో బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న రాజకీయం కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోదని, రాజకీయాల కంటే రైతుల సంక్షేమం, ప్రయోజనమే మాకు ముఖ్యమని స్పష్టం చేశారు.

**- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి....**

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న 147 లబ్దిదారులకు చెక్కులను మంగళవారం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పంపిణి చేశారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటి లతో పాటు, 5 మండలాలకు చెందిన 54,31,500 రూపాయల విలువ గల 147 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోతె తిరుపతి, కొల్లూరు కిరణ్, సొల్లు బాబు, యేముల పుష్పలత, ఆరెటి సుశీల, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, కాజీపేట శ్రీనివాస్, పంజాల రామ్ శంకర్ గౌడ్, నేరెళ్ల మహేందర్ గౌడ్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, ఉప్పు శ్రీనివాస్, ఆలీం, చంద్ర శేఖర్, సందమల్ల బాబు, బిక్షపతి, రేణుక, మిడిదొడ్డి రాజు, ఖాలీద్ హుస్సేన్, తౌసిఫ్, అప్సర్, స్వామి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధి కి కళలు తోడ్పడుతాయి

## - కమిషనర్ సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**



విద్యనభ్యసించే సమయంలో పిల్లలకు చదువుతో పాటు కలల పట్ల ఆసక్తి ఉండాలని, కలలు పిల్లల మానసిక వికాసం తో పాటు సమగ్రాభివృద్ధికి తోడ్పడతాయని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని వివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి కళోత్సవాలు జరిగాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలలకు చెందిన 12 రకాల అంశాలలో 90 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో విద్యతో పాటు 64 కలలలో కొన్నింటిలోనైనా ప్రావీణ్యత పొందాలని అన్నారు. మన దేశం కలలకు పుట్టిల్లని, తెలంగాణలోని గ్రామీణ ప్రాంతంలో అనేక గ్రామీణ కలలు ఉన్నాయన్నారు. ఎంఈఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి కళోత్సవాలు దోహదపడతాయని అన్నారు. సోమవారం నిర్వహించిన టిఎల్ఎమ్ మేళాలో 194 టిఎల్ఎం అంశాలు రాగా వాటిలో పదింటిని ఈనెల 18న జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. 12 రకాల అంశాల్లో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. తిరుమల, అనురాధ, సంపత్, సతీష్, కూర్మాచలం, వెంకటేశ్వర్లు, సీఆర్పీ దామోదర చారి, రవిబాబు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య, ఎండపల్లి/ వెల్గటూర్**



సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ కార్యాలయంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పాల్గొని, చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాం టిదని అన్నారు.మంగళవారం రోజున మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఏ అనిల్ కుమార్ మండల ఎంపీడీవో నరేష్ కుమార్, కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, అధికారులు , పిసిసి కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికింద మంది 65లబ్దిదారులకు రూ.20, 46000 ఎండపల్లి వెల్గటూరు, చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని రాజకీయంగా ఎదుర్కోలేని కేటీఆర్

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

**సూర్య, కరీంనగర్**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ వ్యాఖ్యలను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదుర్కునే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని,అందుకే బండి సంజయ్ కుమార్ పై పరువు నష్టం కేసు వేశారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.మంగళవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ కిందిస్థాయి నుండి అనేక రాజకీయ ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ క్షేత్రస్థాయి దిగ్విజయ నేత అని తెలిపారు. కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి స్థాయికి వచ్చిన బండి సంజయ్ కుమార్ కు కేటీఆర్ కు రాజకీయంగా ఎంతో తేడా ఉందన్నారు. కెసిఆర్ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన కేటీఆర్ నాడు అధికార అహంకారంతో ఎంతోమందిని దుర్భాషలాడారన్నారు. బండి సంజయ్ కుమార్ ను కేటీఆర్ వ్యక్తిగతంగా విమర్శించి, దుర్భాషలాడిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. బండి సంజయ్ కుమార్ వాస్తవ విషయాలు మాట్లాడితే కేటీఆర్ జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారని, అందుకే పరువు నష్టం దావా కేసులు వేశారని తెలిపారు. ముఖ్యంగా బండి సంజయ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో ఉన్న సమయంలో నాటి బి ఆర్ ఎస్ పై చేసిన వ్యాఖ్యలకు గతంలో కేటీఆర్ పరువు నష్టం కేసు వేశారని , . నేడు కూడా అదే రీతిలో కేటీఆర్ మరొక పరువు నష్టం కేసు వేశారన్నారు. గతంలో వేసిన పరునష్టం కేసు కోర్టులో నిలబడలేదని, నేడు వేసిన కేసు కూడా అలాగే నీరుగారి పోతుందన్నారు. కేటీఆర్ రాజకీయ విమర్శలను, వ్యాఖ్యలను తట్టుకునే స్థితిలో లేరని , అందుకే పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కేటీఆర్ బెదిరింపులకు బండి సంజయ్ కుమార్ భయపడరని, దీటుగా బదులిస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# యాత్ర దానం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

**సూర్య, జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నూతనంగా చేపట్టిన యాత్ర దానం కార్యక్రమంలో భాగంగా యాత్ర దానం పోస్టర్ ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసం లో జరిగిన కార్యక్రమంలో ఆర్ టి సి డిఎం కల్పన, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా బోధన

**సూర్య,రాయికల్**



విద్యార్థుల్లో విద్యతోపాటు సృజనాత్మకతను వెలికితీయడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ తెలిపారు .రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ మోడల్ స్కూల్లో ఎఫ్ఎం రేడియో కార్యక్రమాలను మంగళవారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో వివిధ రకాల నైపుణ్యాలను వెలికి తీయడానికి,అలాగే విద్యార్థులకు విద్యతోపాటు జాతీయ అంశాలపై అవగాహన పెంచేందుకు ఎఫ్ఎం రేడియో కార్యక్రమాలను మధ్యాహ్న భోజన సమయంలో కొనసాగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులందరికీ ఎఫ్ఎం రేడియో కార్యక్రమం ద్వారా సమాచారం అందజేస్తూ నూతన ఒరవడిని తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసయ్య,శ్రీధర్, రమేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులపై చిన్న చూపు.. ప్రభుత్వ పాఠశాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

## - ప్రహరీ గోడ నిర్మాణంలో నిర్లక్ష్యం సరి కాదు

## - వెంటనే నిర్మాణం చేపట్టాలి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గత కొన్ని నెలల క్రితం ప్రహరీ గోడ మంజూరు అయ్యి భూమి పూజ చేసినప్పటికీ పనులు మొదలు పెట్టడానికి సదరు కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదు. ఈ సందర్భంగా గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ.. నిత్యం రాకపోకలు, ఇసుక ట్రాక్టర్లు, పశువులు రెండు పాఠశాల మధ్య నుంచి వెళ్లడం వల్ల పిల్లలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయి. పాఠశాలకు ఒక వైపు గోడ ఉండటం మరొక వైపు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.సర్కారు బడులపై చిన్న చూపు.. ప్రభుత్వ పాఠశాల పై కాంగ్రెస్ నిర్లక్ష్యం అన్నారు. ఈ సదరు కాంట్రాక్టర్ కు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదు. కావునా వెంటనే అధికారులు చొరవ తీసుకొని ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గజ్జెల ప్రశాంత్, గుంటుకు నరేందర్, లింగంపల్లి శంకర్, లంక నరేందర్, నలిమేటి నాగరాజు, కొయ్యేటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా

# ప్రతి పోలింగ్ బూత్ లో జాతీయ జెండా ఎగరవేయండి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, కరీంనగర్**



సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించాలని , జిల్లావ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో జాతీయ జెండా ఎగరవేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రను మరో మలుపు తిప్పిన రోజని , శతాబ్దాల బానిస సంకెళ్లను తుంచేసిన ఉద్విగ్న సందర్భమన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడాదైనా ఇంకా స్వేచ్ఛ కోసం ఎదురు చూసింది కేవలం తెలంగాణ సమాజమేనన్నారు . నిజాం నిరంకుశత్వానికి, రజాకర్ల రౌడీల , దాష్టికానికి , బానిస బ్రతుకుల సంకెళ్లకి విముక్తి జరిగి తెలంగాణ సమాజం నిజమైన స్వాతంత్రం పొందిన రోజు సెప్టెంబర్ 17 అని చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానాన్ని సొంత జాగీర్గా భావించి ఈ సంస్థానాన్ని పాకిస్తాన్లో కలపాలని చూసిన నిజాం రాజు కలలు కల్లలయిన రోజు సెప్టెంబర్ 17 అని ఆయన గుర్తు చేశారు. రజాకర్ వారసుల పార్టీ ఎంఐఎం అడుగులకు మడుగులొత్తే నేటి కాంగ్రెస్ , నాటి టిఆర్ఎస్ సర్కార్లు విమోచన దినోత్సవ వేడుకలపై నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. సమైక్యత దినోత్సవం పేరుతో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం , ప్రజాపాలన దినోత్సవం పేరుతో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవ స్ఫూర్తిని మంటలో కలపడమే మార్గంగా పెట్టుకుందని ఘాటుగా విమర్శించారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారిక తెలంగాణ విమోచన వేడుకలు హైదరాబాద్లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# నిధుల మంజూరుకి కేంద్ర మంత్రులకు పాలాభిషేకం

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**

**సూర్య రామడుగు**

చొప్పదండి నుండి మాల్యాల ఎక్స్ రోడ్ వరకు చొప్పదండి రామడుగు గంగాధర మల్యాల మండలాల్లోనివలు గ్రామాలైన రాగంపేట్ గోపాలరావుపెట్,బురుగుపల్లితక్కలపల్లి గ్రామాలను కలుపుతూ డబుల్ రోడ్డు అభివృద్ధి కోసం కేంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ 50 కోట్ల సిఆర్ఎఫ్ నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా రామడుగు మండలం గోపాలరావుపెట గ్రామంలో బిజెపిమండల శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలోపాలాభిషేకం నిర్వహం చిస్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ చొప్పదండి నుండి మాల్యాల వరకు రోడ్డు సరిగా లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని దీని విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి విన్నవించి



వెంటనే వారు స్పందించి మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రుల కు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ కి 188 కోట్ల నిధులు మంజూరు కాగాచొప్పదండి నియోజవర్గం లో రోడ్ల అభివృద్ధి కి 50 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయం అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అను నిత్యం అభివృద్ధి కోసంపాటు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తోనే రోడ్లు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రోడ్డు మంజూరు పట్ల గ్రామస్థులువ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు జాతరగొండ ఐలయ్య, కళ్లెం శివ,మండల కార్యదర్శి గుంట అశోక్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు దురుశెట్టి రమేష్,సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు,కట్ల రవీందర్,బద్దం లక్ష్మారెడ్డి, మునిగంటి శ్రీనివాస్ చారి,మాజీ సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్ రెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు పల్లపు చిరంజీవి, రేండ్ల తిరుపతి, మందపెల్లి అరుణ్,వేముల దామోదర్,బండి శేఖర్,ఉత్తేమ్ కనుకరాజు, మంద రాజశేఖర్, పొన్నం అభిషేక్,బుర్ర శ్రీధర్,దైవాల తిరుపతి గౌడ్,ఎగుర్ల ఎల్లయ్య, లింగంపెల్లి శ్రీనివాస్,మేకల నాగరాజు, సత్తు రాకేష్,గ్రామస్తులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్..**

**సూర్య రామడుగు**



తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో పాఠ్యంశంగా చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా రామడుగు మండలంలోని గుండి గ్రామంలో రైతాంగ సాయుధ పోరాట అమరులు గుండి దామోదర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ భూమి కోసంభుక్తి కోసంవెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని4500 మంది అమరుల ప్రాణత్యాగంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉమ్మెంతుల రవీందర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గంటే రాజేశం గుండి గ్రామ ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్ ముంజాల ప్రవీణ్ గౌడ్ మేకల నాగరాజు దికొండ కుమారస్వామి మచ్చ నరసయ్య ఏగుర్ల మల్లేశం మచ్చ హరీష్ ఎండి అజీమ్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విజ్ఞానమేళాలో కరీంనగర్ విద్యార్థికి ద్వితీయ బహుమతి

**సూర్య కరీంనగర్ టౌన్**





కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి విజ్ఞాన మేళాలో ద్వితీయ బహుమతి పొందడం జరిగింది.శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో, కామారెడ్డిలో సెప్టెంబర్ 12,13,14 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి విజ్ఞానమేళాలో విద్యార్థి చిరంజీవి తమ్ము అక్షిత్ సుందర్ అద్భుత ప్రతిభ కనబరిచారు. పదవ తరగతి కిషోర వర్గ విభాగంలో "" క్షేత్ర గణిత ప్రయోగం (Model Based On Mensur ation )"" ప్రదర్శించి ద్వితీయ బహుమతి పొందినాడు.ఈ సందర్భంగా ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రవణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, డాక్టర్ నాళ్ల సత్య విద్య సాగర్, రాపర్తి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులదేవి, అక్షిత్ సుందర్ ను అభినందించారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## హౌసింగ్ బోర్డ్ లో వైద్య శిబిరం


**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ని హౌసింగ్ బోర్డ్ లో వావిలాల పి.హెచ్.సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో 54 మంది కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించడం జరిగింది,ఈ వైద్య శిబిరాలకు వచ్చిన కాలనీ వాసులకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఇచ్చారు ఈ సందర్భంగా వైద్య శిబిరాలకు వచ్చిన కాలనీవాసులకు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు మలేరియా,డెంగీ, చికెన్ గున్య వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత డ్రై డే ల పై మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు దోమల నివారణ అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను కాలనీ వాసులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమములో డాక్టర్ మహోన్నతపటేల్,హెల్త్ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల,రజిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం...

**సూర్య మల్యాల**



మండల కేంద్రంలో బిజెపి నాయకులు మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు అనంతరం టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని ఆర్నకొండ నుండి మల్యాల వరకు రామడుగు,గంగాధర, మల్యాల మండలాలను కలిపే సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 50 కోట్ల నిధులు మంజూరు చేయించారనిన్నారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వల్లనే నేడు గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మల్యాల మండలంలోనే కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి ప్రతి గ్రామగ్రామాన సిసి రోడ్లు వేసి అభివృద్ధి అంటే ఏంటో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో. మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం మాజీ ఎంపిటిసి సంఘని రవి. రాచర్ల రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. జనగామ రాములు. అవుదుర్తి రమ. కందుల వినోద్. నీలం రవి. అక్క ఆనందం. బండారి రాజ్ కుమార్. గడ్డం నడిపి మల్లేశం .గడ్డం చిన్న మల్లేశం. సంఘ శంకర్. పులి అనిల్. చందు. తాటిపాముల అంజన్న. గొండ్ల మల్లేశం. జిల్లాల రమేష్. గడ్డం గౌతం. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్‌లో బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి దుర్గామాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రతీక అని, ఇది ప్రేమ–ఆప్యాయతలు, భక్తి–భావాలు కలిపే విశిష్ట సాంప్రదాయం అని పేర్కొన్నారు. పూలతో సత్కరించే ఈ ఉత్సవం కుటుంబ ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగగా తెలంగాణ కళా వైభవానికి నిలువెత్తు సాక్ష్యమని ఆయన అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు బతుకమ్మ పాటలు, పద్యాలతో ఆకట్టుకున్నారు. ప్రాంగణం పూలతో అలంకరించబడగా పండుగ సందడి నిండింది. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో విడుదలైన సందర్భంగా సంబరాలు

**సూర్య గన్నేరువరం**



మానేరు వాగు మీద బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జీవోను విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి నందున గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్, బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు పుల్లెల జగన్మోహన్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతులు ఇప్పించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు గన్నేరువరం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలాసారం రామచంద్రం, బండి తిరుపతి, మచ్చ బాలరాజు, పుల్లెల రాము, కాంతాల రాజిరెడ్డి, బద్దం అనంతరెడ్డి, బోడ భాస్కర్ రెడ్డి, మునిగంటి లింగయ్య, గంట గౌతమ్, అరికాంతం నరసింహారెడ్డి, కూర హరీష్, సతీష్, దాడిగొప్పు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

**సూర్య రామడుగు**





కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంపులో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సబ్ ఇన్స్పెక్టర్ జ్యోత్స్న నేతృత్వంలో సిబ్బంది రవి, మాధవి, వసీం అక్రమ్ పాల్గొని OTP, KYC, ఇన్వెస్ట్‌మెంట్, ఫిషింగ్, డిజిటల్ అరెస్ట్ వంటి సైబర్ మోసాలపై వివరించారు. మోసాలకు గురైతే 1930కి కాల్ చేయాలని, www.cyber-crime.gov.in లో ఫిర్యాదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో దాదాపు వందమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జ్ డా.ఈ. స్రవంతి, పంచాయతీ సెక్రటరీ శ్యామ్ సుందర్ రెడ్డి సహకరించగా, అనంతరం సైబర్ క్రైమ్ సిబ్బందిని సన్మానించారు.

## యూరియా కోసం రైతుల రాస్తారోకో

**సూర్య కోనరావుపేట**



యూరియా కోసం రైతులు రాస్తారోకో చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో మంగళవారం రైతులు యూరియా కోసం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ప్రతి ఏటా తమ గ్రామానికి 100 టన్నుల యూరియా అవసరముంటుందని రైతులకు సరిపడా యూరియా ఇవ్వడం లేదని రైతులు వాపోయారు. చాలామంది రైతులకు ఇప్పటివరకు గ్రామంలో యూరియా బస్తా కూడా అందలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందించాలని రైతులు కోరారు.

# ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు

**- తహసీల్దార్ ఉదయ్ కుమార్**

**సూర్య ధర్మారం**

ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని తరగతి గదిలోనే దేశ భవిష్యత్ రూపుదిద్దుకుంటుందని ధర్మారం తహసీల్దార్ ఉదయ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం జక్కన్నపల్లి లోని సంస్కృతి బంకెట్ హాల్ లో సోమవారం సాయంత్రం జరిగిన ధర్మారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసీల్దార్ మాట్లాడుతూ సమాజములో ప్రతీ ఒక్కరి జీవితాలను తీర్చిదిద్ది దేశ ప్రగతిని సాధించుటలో కీలకమైనది వృత్తి ఉపాధ్యాయ వృత్తి అనీ, ఉపాధ్యాయులను గౌరవించుకోవటం చాలా గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ సందర్భంగా తన గురువులను గుర్తు చేసుకుంటూ స్వీయ అనుభవాలను వివరించారు. మండల పరిధిలోని మండలపరిషత్, జిల్లా పరిషత్, మాడల్ స్కూల్, కేజీబివి, గురుకుల పాఠశాలలనుండి ఎంపికైన ఇరవై మూడు మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మండల పరిషత్



అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి ప్రభాకర్ లతో కలిసి శాలువా, మెమంటో లతో పాటు అప్రిసియేషన్ సర్టిఫికెట్ లతో ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మండల ఉపాధ్యాయులు ఏ. మల్లేశం, ఎస్. కృష్ణమోహన మూర్తి, సముద్రాల వంశీ మోహనా చార్యులను మరియు ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థుల సంఖ్యను పెంచిన పత్తిపాక, కటికెనపల్లి, రచ్చపల్లి, బొమ్మారెడ్డి పల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు నూతి మల్లన్న, మోతిలాల్ నాయక్, వంశీమోహనా చార్యులు, రాజేష్, అనుమల్ల శారద, సంపత్, భాగ్యలక్ష్మి లను కూడా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపారులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ. మల్లేశం, షీలా, మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, కేజీబివి ఎస్. ఓ. శోభ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్, వివిధ ఉపాధ్యా య సంఘ నాయకులు జాడి శ్రీనివాస్, నూతి మల్లన్న, వ్యాల్ల రాజేందర్ రెడ్డి, ఎస్. మల్లారెడ్డి, గుమ్ముల నాగరాజు, శంకర్ నాయక్, కాట నర్సయ్య, మోతిలాల్ నాయక్, పులిపాక కిషన్, మహమ్మద్ జహంగీర్, ప్రధానోపాధ్యాయులు దేవి రమేష్, కొండ వసంత, కస్తూర్ రిసోర్స్ పర్సన్లు ఎదుల్ల ప్రేమ్ సాగర్, బట్టు కుమారస్వామి, కవిత, శ్రీలత, మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది సురేష్, సునీత, రాజు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజ్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పెద్దపల్లి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ కొనియాడారు. నూతనంగా ఎన్నికైన పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను మంగళవారం రాజ్ కుమార్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టులు పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల క్రియాశీలక పాత్ర పోషించారని ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై అక్షర రూపంలో యుద్ధం చేసి ఉద్యమానికి చేయూతనందించారని గుర్తు చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ (సాక్షి), ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్ (టివి5), ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్ (ప్రజాదర్బార్), కోశాధికారి ఆరెల్లి మల్లేష్ (వార్తా), సహాయ కార్య



దర్శులు ఆర్మూట మల్లేష్ యాదవ్ (నమస్తే తెలంగాణ), కత్తెర్ల తిరుపతి యాదవ్ (టిన్యూస్) కార్యవర్గ సభ్యులు తిర్రి శంకర్ గౌడ్ (99న్యూస్), నగు నూరి శ్రీనివాస్ (మన తెలంగాణ), కొయ్యడ తిరుపతి (నమస్తే తెలంగాణ), మాచర్ల వంశీ క్రిష్ణ (ఐన్యూస్), మర్రి సతీష్ రెడ్డి (సాక్షి), తూర్పాటి శ్రీని వాస్ (నమస్తే తెలంగాణ) ప్రెస్ క్లబ్ ఎన్నికల అధికారి ఎర్రోజు వేణుగోపాల్ లను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు పెంచాల శ్రీధర్, ఖదీర్ ఖాన్, పెద్ది వెంకటేష్, రామగిరి చంద్ర మౌళి, పహీముద్దీన్, వెన్నం రవీందర్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, కుక్క మనోజ్ కుమార్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ జాబు కార్డులు అందించి పనులు కల్పించాలి

**- ఏపీడీ సత్యనారాయణ.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాల్లో అర్హులందరికీ జాబ్ కార్డులు అందజేసి ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలని పెద్దపల్లి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాల యంలో జాతీయ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో 2024-2025 సంవత్సరాలకు గాను నిర్వహించిన పనులు, చెల్లింపు వేతనాలపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. 24 గ్రామ పంచాయతీ లో చేసిన పనులపై చర్చించారు. ఉపాధి హామీ పథకంలో ద్వారా మండ లంలో నాలుగు కోట్ల 45 లక్షల 49 వేలు ఖర్చు చేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ పనులకు ఒక కోటి 48 లక్షల 85 వేలు ఖర్చు చేసినట్లు వారు తెలిపారు. గ్రామాల్లో అవకతవకలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు నోటీసుల తో పాటు డబ్బులు రికవరీ చేయాలని సంబంధిత అధికారులకు ఏపీడీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఏపిడి సత్యనారాయణ మాట్లాడుతూ




గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించి కూలీల సంఖ్య పెంచాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో విరివిగా మొక్కలు నాటాలన్నారు. చేసిన ప్రతి పనిని ఎంబి రికార్డ్ చేయాలన్నారు. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు సరిగా పనిచేయాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపిడి సత్యనారాయణ, విజిలెన్స్ అధికారి కొమురయ్య, ఎంపీడీఓ పూర్ణ చందర్, ఏపిఎం మంజుల, ఎస్ఆర్పి బాలు, పి ఆర్ ఏ ఈ పవన్ అధికారులు మల్లికార్జున్, శరత్, హరికృష్ణ, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెం ట్స్, కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన...

**సూర్య - పెద్దపల్లి రూరల్ 02:**

వీ హబ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థి దశలో కొత్త స్టార్టప్ ల స్థాపన , నైపుణ్యాల అభివృద్ధి ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. లక్ష్మీ నర్సయ్య, డా. ఎ. సతీష్ కుమార్, డా. జి. పురుషోత్తం మరియు టాస్క్ మరియు వీ హబ్ కోఆర్డినేటర్ డా. సి. హెచ్. మారుతి హాజరయ్యారు. వీ హబ్ బృందం నుండి శ్రీ సురేష్ కుమార్ మరియు కుమారి స్వాతి రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించి, విద్యార్థులకు వ్యవస్థాపకత మరియు కెరీర్ నైపుణ్యాలపై విలువైన సమాచారాన్ని అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ, "విద్యార్థినులు తమ లక్ష్యాలను సాధించడానికి వ్యవస్థాపకత మరియు



నైపుణ్య అభివృద్ధి కీలకం. డా. ఎ. సతీష్ కుమార్ మాట్లాడుతూ మీరు నేర్చుకున్న నైపుణ్యాలు భవిష్యత్తులో మీ కెరీర్‌ను బలోపేతం చేస్తాయి. మీ సామర్థ్యాలను నమ్మండి మరియు ముందుకు సాగండి," అని విద్యార్థినులను ఉత్సాహపరిచారు.

## అన్నపూర్ణకు ఎత్తిపోతలు 3.07 టిఎంసిలు

**సూర్య, ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి 2 పంపుల ద్వారా నీటి ఎత్తిపోత కొనసాగుతుంది. 3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్‌లో 3.07 టిఎంసి నీరు మళ్ళీ చేరుకుంది. మిడ్ మానేరు నుండి 6400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగా, 11 వ ప్యాకేజీలోని రంగనాయక రిజర్వాయర్ కు 3300ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మంగళవారం నీటి నిల్వ పెరిగినట్లు అధికారులు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని వెంకట్రావుపల్లె, గొల్లపల్లె గ్రామాలకు చెందిన వారు మృతి చెందగా ఆ బాధిత కుటుంబాలను మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పరామర్శించారు. జడ్పి మాజీ వైస్ చైర్మెన్ శ్రీ సిద్ధం వేణు, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చెరుకుపెల్లి రాజి రెడ్డి, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రేకులపల్లి విజయ్ కుమార్ వర్ధంతి

**సూర్య- సుల్తానాబాద్**



శ్రీవాణి విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ రేకులపల్లి విజయ్ కుమార్ ఐదవ వర్ధంతి పురస్కరించుకుని స్థానిక శ్రీవాణి కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీవాణి కళాశాలల చైర్మన్ డాక్టర్ రేకులపల్లి విజయ, డైరెక్టర్ రేకులపల్లి సుష్మ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు శ్రీవాణి కళాశాలలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి విజయ్ కుమార్ అని, ఆయన ఆశయాలు సాధించేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని అన్నారు. అనంతరం విజయ్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉద్యానవన పంటల నమోదు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం, ఊ షన్నపల్లి, పెద్దంపేట, పెగడపల్లి శివారు లో సాగు చేస్తున్నటువంటి ఉద్యాన పంటలైన పసుపు, కూరగాయలు, పండ్లతోటలు, పూల తోటలు సాగు చేస్తున్నటువంటి రైతుల వివరాలు సర్వే నెంబర్ ప్రకారం రైతుల జాబితాను అధికారులు సేకరించారు. ఉద్యానవన అధికారి ఎస్ మహేష్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ గ్రామాలలో పెద్దపల్లి జిల్లాలోనే పసుపు పంట సుమారు 200 నుండి 250 ఎకరాల వరకు సాగు చేస్తున్నారని. సుమారు 80 నుండి 100 ఎకరాల వరకు వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్నారన్నారు. వివిధ పంటలు సాగు చేస్తున్న ప్రతీ రైతు సర్వే నెంబర్ ప్రకారం ఏఈఓ దగ్గర తప్పకుండా క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పూల తోటల, బిందు సేద్య సబ్సిడీకి సంబంధించిన అప్లికేషన్స్ తీసుకున్నారు. పామాయిల్ సాగు చేసుకునే రైతులు కానీ బింద సేద్య పథకానికి సబ్సిడీ ఎవరైనా పొందా లంటే బి. రాము ఉద్యాన విస్తరణ అధికారి ఫోన్ 8919896772 నెంబర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎస్. మహే ష్, ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము, రైతులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ప్రముఖ సింగర్ వరం

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని ప్రముఖ తెలుగు గాయని వరం మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.